


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం

గురువారం 02, అక్టోబర్ 2025




# కౌన్సిలర్ బరిలో

## సంసిద్ధం అంటున్న యువ న్యాయవాది

- తండ్రి సీపీఐ నాయకుడిగా ఎన్నో సంవత్సరాలు సేవలు
- మంచి న్యాయవాదిగా తనయుడికి సమాజంలో గుర్తింపు
- 10మందికి మంచిచెయ్యాలంటే రాజకీయప్రవేశం అనివార్యం అంటున్న సంజయ్

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)- అశ్వారావుపేట పట్టణంలో పరిచయం అవసరంలేని వ్యక్తి తిర్నాతి సత్యనారాయణ(కుర్చీల సత్యనారాయణ) సీపీఐ పార్టీలో కీలక నేతగా బడుగు బలహీనవర్గాలకు తమ సేవలు అందించారు.అప్పటి పార్టీలో క్రియాశీలక నిర్ణయాలు,పార్టీ అభ్యున్నతికై కష్టపడిన ఆయనతత్వం,పేద ప్రజల వెన్నంటే నడిచిన ఆయన శైలి,ఇప్పటికీ ఆయన సేవలు గుర్తుచేసుకుని వారు లేరనే చెప్పవచ్చు. తండ్రి మరణానంతరం కుమారుడు అదే పార్టీలో క్రియాశీలక కార్య కర్తగా కొనసాగుతూనే న్యాయవాదిగా కొనసాగుతూనే ఉన్నారు.న్యాయవాది సంజయ్ పరోక్షంగా తనవద్దకు వచ్చిన వారికి తనదైన శైలిలో సేవలను అందించటం,ప్రత్యక్షంగా కూడా ఇతరత్రా అంశాలు ఆశించకుండా కొంత వేర అన్ని రకాలుగా పెదప్రజలకు సహాయం చేస్తూనే వచ్చారు.ఇదిలా ఉండగాతండ్రి ఆశయాలను కొనసాగించాలని భావించిన సంజయ్ ప్రజా రాజకీయాల్లో అడుగుపెడుతున్నారు.

2 లో..

## ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు



మంత్రిపొంగులేటి శ్రీనివాస రెడ్డి

ఖమ్మం సూర్య బ్యూరో
దసరా పర్వదినం ధర్మం చెడుపై విజయం సాధించిన శుభసంకేతం. ఈ విజయదశమి సందర్భంగా మీ కుటుంబాల్లో సుఖశాంతులు, ఐశ్వర్యం, ఆరోగ్యం నిండాలని ఆకాంక్షిస్తున్నాను.ప్రతీ ఇంటిలో ఆనందం అలముకోవాలని, ప్రతీ మనసులో సంతోషం విరజిమ్మాలని కోరుకుంటున్నాను.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు



2 లో..


జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)–జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# వ్యవసాయ,విజిలెన్స్ అధికారుల తనిఖీ

- అనుమానాస్పద స్థితిలో ఉన్న శిలీంద్ర నాశిని స్వాధీనం
- షాప్ యజమానికి షోకాజ్ జారీ




2 లో..

తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-ఖమ్మం జిల్లాలోనే నకిలీ పెస్టిసైడ్స్ తో నష్టపోయామంటూ రైతులు రోడ్డెక్కిన ఘటన తల్లాడ మండలానిది.ఈ తరుణంలో తల్లాడ మండలంలోని ఓ పురుగుమందుల దుకాణంలో పేరొందిన ఓ బహుళ జాతి కంపెనీ,ఆ కంపెనీ పేరు మీద ఉన్న శిలీంద్ర నాశిని పై అనుమానం వ్యక్తం చేస్తూ ఆ కంపెనీకి సంబంధించిన సిబ్బందే ఫిర్యాదు చేసిన సంఘటన బుధవారం మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో ఉన్న శ్రీ లక్ష్మీ చైతన్య ట్రేడర్స్ లో విక్రయిస్తున్న "బాయర్ కంపెనీకి చెందిన నెటివో"అనే శిలీంద్ర నాశిని పై పనితీరిపై గ్రామ రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తూ కంపెనీ సిబ్బందికి తెలియజేయగా,అనుమానం వచ్చిన కంపెనీ సిబ్బంది,స్థానిక వ్యవసాయ శాఖ అధికారితో కలిసి,విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులకు సమాచారం ఇచ్చారు.



# సూరన్న

## పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?

- మండలంలో భట్టి విక్రమార్కకు ప్రధాన అనుచరుడుగా ముద్ర
- చింతకాని జడ్పీటీసీ పీఠంపై చాలామంది నేతల ఆశలు
- జనరల్ సీటు కావడంతో మిగతా కులాల నేతలు డీల
- 5 ఏళ్ళ తర్వాత జనరల్ రిజర్వ్ అయిన చింతకాని
- ఈసారి రేస్‌లోకి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ ఇనుకుళ్ళ పుల్లారెడ్డి వారసుడు
- గత అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ కోసం విస్తృత ప్రచారం
- తొలిసారి ప్రత్యక్ష రాజకీయాల్లోకి, జడ్పీటీసీగా పోటీచేసే అవకాశం
- మండలంలోని అన్ని గ్రామాలలో బలమైన పార్టీగా కాంగ్రెస్

2 లో..



# సూరన్న పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా?



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:**

చింతకాని రాజకీయాల్లో ఇనుకుళ్ళ నాగసూరా రెడ్డి రెడ్డి డైరెక్ట్ పొలిటికల్ ఎంట్రీ ఇవ్వబోతున్నారా? స్థానిక ఎన్నికల రిజర్వేషన్ ఆయనకు కలిసొచ్చిందా? జిల్లా పరిషత్‌లో రాజకీయ ఆయన మార్క్ ఉండబోతుందా? ఇటువంటి ప్రశ్నలకు ఔనన్న సమాధానాలు వినిపిస్తున్నాయి....

చింతకాని జెడ్పిటిసి పీఠం ఈసారి జనరల్‌కు రిజర్వ్ అయ్యింది. దీంతో.. దీనిపై ఆశలు పెట్టుకున్న ఇతర సామాజిక వర్గాల నేతలు డీలా పడ్డారు. నిన్న మొన్నటి దాకా.. ఇక తాము జిల్లా పరిషత్ మెంబర్ అయిపోయినట్టేనని కలలుగన్నవాళ్ళంతా.. ప్రస్తుతం గాలి తీసిన బెలూన్స్‌లా అయిపోయారు. అసెంబ్లీ ఎన్నికల్లో గట్టిగా పని చేసిన నేతలకు జడ్పీటీసీ ఆశలు కల్పించాయి రాజకీయ పార్టీలు. అలాగే, జంపింగ్ లీడర్స్ కూడా చాలా మంది ఆశావహులుగా ఉన్నారు. తీరా ఇప్పుడు జనరల్ రిజర్వ్‌డ్ కావడంతో తమ ఆశల మీద నీళ్లు చల్లినట్టైందని భావిస్తున్నారట వాళ్ళంతా. ఈ జడ్పీటీసీ పదవి ఐదు సంవత్సరాల తర్వాత జనరల్ కి రిజర్వు అయింది. మళ్లీ ఇప్పుడు ఆ కోటాలోకి వెళ్ళింది. దీంతో ఈసారి కాంగ్రెస్ పార్టీ తరపున కొత్త పేరు తెర మీదికి వస్తోంది. బరిలో నేను అంటూ.. సీనియర్ రాజకీయ నాయకుడి వారసురసుడు దూసుకురావడం ఆసక్తికరంగా మారింది. అయితే చింతకాని ప్రాదేశిక నియోజకవర్గం లో 26 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ప్రస్తుతం మధిర ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాటి నుండి చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్వర్గీయ ఇనుకుళ్ళ పుల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీ కోసం చేసిన కృషి తన కుమారుడు నాగసూరారెడ్డికి కలిసి వచ్చే అంశం. గతంలో జరిగిన అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో నాగసూరారెడ్డి కీలకపాత్ర పోషించారన్న టాక్ ఉంది. నాగసూరారెడ్డికి ప్రధానంగా యువత, మహిళా ఓటర్లల్లో క్రేజ్ ఉందన్నది లోకల్ టాక్. ఈ క్రమంలోనే.. ఇప్పుడు జడ్పీటీసీ రేసులో ఆయన పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. కాగా, కాంగ్రెస్ పార్టీ ఆయనను బరిలోకి దించే అవకాశాలు మెండుగా ఉన్నాయనే ప్రచారం జరుగుతోంది. చిన్ననాటి నుండి కాంగ్రెస్ పార్టీ కోసం తండ్రి కోసం ప్రచారం చేసినా%ా% ఇన్నాళ్ళు ప్రత్యక్ష రాజకీయాల్లోకి రాలేదు. కానీ%ా% ఈసారి మాత్రం జడ్పీటీసీగా పోటీచేసి జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ అయ్యే ఛాన్స్ ఉందని తెలుస్తోంది. ఈ మండలంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని గ్రామాలలో మంచి పట్టు ఉండడంతో జడ్పీటీసీ గా పోటీ చేస్తే గెలుపు కోసం పెద్దగా కష్టపడాల్సిన, డౌట్ పడాల్సిన అవసరం ఉండబోదని అంచనా వేస్తున్నారట మండలంలోని రాజకీయ విశ్లేషకులు.

అటు మండల కాంగ్రెస్ పార్టీ నేతలు కూడా తన మాటను కాదనే అవకాశం లేకపోవడంతో ఈసారి ప్రత్యక్ష రాజకీయ ప్రవేశానికి ఇదే కరెక్ట్ టైమని అనుకుంటున్నారట ఆయన అనుచరులు. ఇక చింతకాని మండలంలో 26 గ్రామం పంచాయతీలు ఉండగా మొత్తం ఓటర్లు 41707 మంది ఉన్నారు. ఇందులో అన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ బలమైన శక్తిగా ఉంది. కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి నేటి వరకు మండలంలో కోట్ల రూపాయల పనులు చేయటంతో పాటు ప్రజా సంక్షేమ పథకాలు కూడా కలిసి అంశాలుగా ఉన్నాయి. ఆ లెక్కన చూసుకుంటే%ా% ఇది కూడా తమకి కలిసివచ్చే అంశమని భావిస్తోంది సూరన్న శిబిరం. మరికొంతమంది నాయకులు కూడా ఈ సారి తమ వారసులను బరిలో దింపే ప్లాన్‌లో ఉన్నా%ా% రిజర్వేషన్లు తారుమారు అవ్వడంతో నాగ సురారెడ్డికి మాత్రం లైన్ క్లియర్ అయినట్టు తెలిసింది. మొత్తంగా ఇక్కడి నుండి గెలిచిన వారికి వైస్ చైర్మన్ పదవి దక్కే అవకాశం లేకపోలేదు. నాగసూరారెడ్డి పోటీలో ఉండటం ఖాయమై పోవడంతో%ా% ఈసారి స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా మారే అవకాశం ఉందన్నది విశ్లేషకుల వాయిస్.

## కౌన్సిలర్ బరిలో సంసిద్ధం అంటున్న యువ న్యాయవాది

తండ్రి జనసేవా తత్వాన్ని ఆదర్శంగా తీసుకున్న సంజయ్, అశ్వారావుపేట మున్సిపల్ కౌన్సిలర్ పదవికి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాలని సంకల్పించారు. న్యాయవాద వృత్తి ద్వారా పేదలు, బలహీన వర్గాలకు న్యాయ సహాయం అందించిన అనుభవంతో, తమ పట్టణ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్న దృఢసంకల్పంతో ప్రజల్లోకి వెళ్తున్నట్లు ఆయన వెల్లడించారు. స్థానిక యువత మరియు తండ్రి అనుచరులు సంజయ్‌కు మద్దతుగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. రాజకీయంగా కొత్తవాడైనా, యువశక్తి, న్యాయపరమైన అవగాహన, సామాజిక సేవ తన బలం అవుతుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. అశ్వారావుపేట పట్టణ స్థానిక ఎన్నికల్లో సంజయ్ పోటీ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## ప్రజలందరికీ విజయదశమి శుభాకాంక్షలు




ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విజయదశమి పండుగ అనేది ప్రజలు అత్యంత భక్తి, శ్రద్ధలతో జరుపుకునే ముఖ్యమైన పర్వదినమని, ఇది ధర్మం చెడుపై గెలిచిన శుభసూచకమని తెలిపారు.

నవరాత్రి ఉత్సవాల సందర్భంగా భక్తులు దుర్గాదేవి తొమ్మిది రూపాలను ఆరాధించడం విశేషమని, విజయదశమి పర్వదినం సమాజంలో ధర్మం, న్యాయం, సత్యానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. జిల్లా ప్రజలందరూ సుఖశాంతులతో వర్ధిల్లాలని, అదేవిధంగా జిల్లా అభివృద్ధి బాటలో ముందుకు సాగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు, ఐశ్వర్యం, సిరిసంపదలు నిండాలని, దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ లభించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.

## ఆయుధ పూజలో పాల్గొన్న సీఐ నాగరాజు రెడ్డి, ఎస్ఐ సాయి కిషోర్ రెడ్డి..





దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )– విజయదశమి సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం పోలీస్ ఆయుధాలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలను వేద పండితులు కామవరపు విజయ్ మారుతి శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమానికి అశ్వరావుపేట సిఐ నాగరాజు రెడ్డి, స్థానిక ఎస్సై స్థాయి కిషోర్ రెడ్డి సిబ్బంది పాల్గొని ఆయుధాలకు పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ క్రమంలోనే వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ ఆయుధ పూజ విశేషాలను తెలియజేస్తూ శత్రువుల నుండి రక్షణ కల్పించే ఆయుధాలను పూజించడం సాంప్రదాయంగా వస్తుందని పాండవుల కూడా వారి ఆయుధాలకు పూజలు నిర్వహించేవారు అని ఆయన తెలిపారు. ఈ దిశలోనే ఎటువంటి విధ్వంసాలు జరగకుండా ఈ ఆయుధ పూజ రక్షణ కవచం లో పనిచేస్తుందని ఆయన తెలిపారు.

## ఇల్లందులో దసరా ఉత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కోరం

**–ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదేశాలు**

**–ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మంత్రి పొంగులేటి హాజరు**



ఇల్లందు, ఆర్‌సి, సూర్య (మేజర్ న్యూస్)–నేడు ఇల్లందు పట్టణంలో జరిగే దసరా ఉత్సవ వేడుకలకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరుకావాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య కోరారు. ఈ సందర్భంగా ఆయన సింగరేణి పాఠశాల గ్రౌండ్ లో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. జమ్మి వేడుకకు సుదూర ప్రాంతాల నుండి హాజరయ్యే ప్రజానికానికి ఇబ్బందులు కలుగకుండా చుడాలని మున్సిపాలటి అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ బానోత్ రాంబాబు,మున్సిపాలిటి అధికారులు టౌన్,మండల పార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్,పులి సైదులు,టౌన్ ఉఫాధ్యక్షుడు సుదర్శన్ కోరి, కార్యదర్శ జాఫర్,నాయకులు మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీను, గందె సదానందం, బిక్షం, చెన్నూరి శ్రీను, చెన్నూరి క్రిష్ణ, దండుగుల శీవ,సతీష్ తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ,విజిలెన్స్ అధికారుల తనిఖీ

బుధవారం విజిలెన్స్ సీ.ఐ కిషోర్,మరో అధికారి అలవాల శ్రీను తో కలిసి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో బస్వాపురం లోని శ్రీ లక్ష్మీ చైతన్య ట్రేడర్స్ లో బుధవారం తనిఖీలు నిర్వహించి కంపెనీ సిబ్బంది అనుమానం వ్యక్తం చేసిన 250గ్రా పరిమాణంలో ఉన్న 8 నెటివో శిలీంద్ర నాశిని ప్యాకెట్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పురుగుమందుకు సంబంధించి అధికారులు దుకాణం యజమాని శీలం కృష్ణారెడ్డినీ ప్రశ్నించగా పక్క మండలంలోని బయో కంపెనీకి చెందిన వ్యక్తి దగ్గర నుంచి బిల్లులు లేకుండా కొనుగోలు చేశానని తెలపడంతో,నాణ్యత ప్రమాణాల నిమిత్తం స్వాధీనం చేసుకున్న పురుగుమందు శాంపిల్స్ ను అధికారులు ల్యాబ్ కు పంపించారు. స్థానిక వ్యవసాయ శాఖ అధికారి ఎం.డి తాజుద్దీన్ శ్రీ లక్ష్మీ చైతన్య ట్రేడర్స్ ప్రొప్రైటర్ శీలం కృష్ణారెడ్డికి షోకాజ్ జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారుల వెంట ఏఈఓ శివకుమార్,బాయెర్ క్రాప్ సైన్సెస్ ప్రతినిధులు ఎం.సందీప్,కంపెనీ మార్కెటింగ్ మేనేజర్ పి.నారాయణ,రీజినల్ మేనేజర్ అశోక్ రెడ్డి పాల్గొన్నారు.



# పండగ పూట పస్తులేనా

**-కాంట్రాక్టు కార్మికులకు పండగకు అందని లాభాల బోనస్**
**-నల్లజెండాలతో నిరసన తెలిపిన కార్మికులు**



ఇల్లందు ఆర్‌సి, సూర్య (మేజర్‌న్యూస్)-సింగరేణిలో పనిచేసే కాంటాక్ట్ కార్మికులు దసరా పండగ పూట కూడా పస్తులు ఉండాల్సి వస్తుందని ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు షేక్ షావలి ఇల్లందు ఏరియా కార్యదర్శి మల్లెల వెంకటేశ్వర్లు,పాయం వెంకన్న అన్నారు. ఈనెల 22న ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి సింగరేణి చైర్మన్ ప్రకటించిన సింగరేణి లాభాల వాట దసరా పండగకు వేయలేదని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల డిపార్ట్మెంట్ల వద్ద నల్లజెండాలతో నిరసన తెలియజేశారు. ఈనిరసన కార్యక్రమంలో పాల్గొన్న ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్, టి యు సి ఐ అనుబంధం రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకబ్ షావలి, ఇల్లందు ఏరియా అధ్యక్ష కార్యదర్శులు మల్లెల వెంకటేశ్వర్లు పాయం వెంకన్న, పాల్గొని మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి మాటలు నీటి మీద మూటలు అయ్యాయని, గెలిచిన సంఘాలు కూడా కాంట్రాక్టు కార్మికుల బోనస్ మీద పట్టించుకోకపోవడం అత్యంత బాధాకరమైన విషయమని వారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద పండగ బతుకమ్మని ఈబతకమ్మ పండుగకు ఇటు జీతాలు పడక అటు లాభాల బొనస్ పడక కార్మికులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఒకే పని ప్రదేశంలో పర్మినెంట్ కార్మికులకు రూ 1,లక్ష 96,వేలు 600ల, రెండు రోజుల ముందే బోనస్ వేసి, కాంట్రాక్ట్ కార్మికులకు ప్రకటించిన రూ 5,500 లు సింగరేణి అధికారులు కార్పొరేట్ నుంచి సర్కులర్ లేటుగా పంపారని, ఇల్లందు అధికారులు అంటి ముట్టనట్టుగా ఈరోజు సంతకాలు పెట్టడంతో ఆలస్యం జరిగింది. దీని మూలాన ఇల్లందులో 350 మంది కార్మికులు పండుగకు పస్తులు ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందారు. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల ఎడల మొదటి నుంచి సింగరేణి యాజమాన్యం ద్వితీయ పౌరులుగా కూడా గుర్తించడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితి లేదని నోటి మాటలు చెప్పి దులుపుకుంటుందని వారన్నారు. ఈ కార్యక్రమంలో, తరుణ్, జమున, గంగ రాజేశ్వరి, మంజు, చిలకమ్మ, దుర్గ ,సుమలత ,స్వాతి, లీలావతి ,ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## కలిసి వచ్చే మిత్రపక్షాలతో ఎన్నికలలో పోటీ చేస్తాం

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వ వెంకటేశ్వరరావు**



బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్)-రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో, కలిసివా చ్చే మిత్రపక్ష పార్టీలతో ఎన్నికల బరిలోకి వెళ్తా మని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్వ వెంకటేశ్వరరావు అన్నారు. సిపిఐ మండల కా ర్యవర్గ సమావేశం మోరంపల్లి బంజర్‌లో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అలవాల సీతారా మిరెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మిత్రపక్షాలతో పొత్తు కుదరని యెడల ఒంటరిగా బరిలో నిలుస్తామని ఆయన అన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజా సంఘాల నాయకులు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజల పక్షాన మనం చేసిన ప్రజాపోరాటలే విజయానికి దోహద పడుతాయని ఆయన అన్నారు. బూర్గంపాడు మండల ప్రజలు సిపిఐ పార్టీ తరపున నిలబడిన ప్రజాప్రతినిధులను గెలిపించి, ప్రజా సమస్యలను పరిష్కరించే అవకాశం కల్పించాలని ఆయన పేర్కొన్నారు. ప్రజలు మోసపురిత మా టలను నమ్మకుండా నిత్యం ప్రజలకోసం పోరా డే సిపిఐ బలపరిచే అభ్యర్థులను గెలిపించా లని ఆయన కోరారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి. సబ్క. నాగేశ్వరావు, సహా య. కార్యదర్శులు పాండవుల బిక్షం, ముది గొండ బాలకృష్ణ, సిద్దారపు సుబ్బారెడ్డి,శంకర్ రెడ్డి, బర్ల వెంకటేశ్వర్లు, కూరపాటి దాసు, సాజిద్,మాల్సుర్,పిచ్చమ్మ, వెంకటేశ్వర రెడ్డి, రాంబాబు, బలరాం,కాటూరి రాము, తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం

**-వినాయకాపురం రోడ్ల దుస్థితి- ఆగ్రహంగా మారిన ప్రజల ఆవేదన**



అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని వినాయకాపురం గ్రామం ప్రజలు నరకయాతన పడుతున్నారు. ప్రభుత్వ నిధులతో వేసిన సిమెంట్ రోడ్లు కొన్నేళ్లు కూడా మన్నక ముందే పగుళ్లు పడి గోతులు ఏర్పడి నడవలేని పరిస్థితి నెలకొంది. రోడ్ల పక్కన ఉన్న డ్రైనేజీలు మూసుకుపోయి మురుగు నీరు నిల్వ ఉండడంతో దుర్వాసన వ్యాపించి ప్రజల జీవనాన్ని కష్టతరం చేస్తోంది. సాధారణంగా ఒక సిమెంట్ రోడ్డు 10-15 సంవత్సరాలు మన్నాలి. కానీ వినాయకాపురంలో వేసిన రోడ్లు నెలల వ్యవధిలోనే కుప్పకూలడం కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం, నాసిరకం పనుల నిదర్శనం అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. పన్నుల రూపంలో మనం ఇచ్చిన డబ్బులు వృథా అవుతున్నాయి. రూపాయి పని కూడా సగం స్థాయిలో చేయడం లేదు. అధికారులు కూడా చూడనట్టు వ్యవహరిస్తున్నారు అని వారు మండిపడుతున్నారు. గ్రామంలో గందరగోళం అంతా రోడ్లకే పరిమితం కాలేదు. డ్రైనేజీ వ్యవస్థ కూడా పూర్తిగా దెబ్బతింది. నీరు సరిగా పారక మురుగు నిల్వ అవ్వడంతో దుర్వాసన, దోమల విపత్తు, ఆరోగ్య సమస్యలు రోజువారీ సమస్యలుగా మారాయి. ఇలాగే కొనసాగితే రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతాం. అధికారులకూ, కాంట్రాక్టర్లకూ ఇక మినహాయింపు లేదు అని గ్రామస్తులు బహిరంగంగా హెచ్చరిస్తున్నారు.




## స్థానిక ఎన్నికలలో సిపిఐ పోటీ చేస్తుంది

**-సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పుల్లారెడ్డి**



మణుగూరు ఆర్‌సి,సూర్య (మేజర్ న్యూస్)- స్థానిక సంస్థల ఎన్నికల్లో మణుగూరు మండలలో అన్ని ఎంపీటీసీ, పంచాయతీ పరిధిలోని వార్డులకు, సర్పంచ్ లకు సిపిఐ పోటీలలో నిలబడుతుందని ..దీని కొరకు క్యాడర్ సిద్ధంగా ఉండాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సరెడ్డి పుల్లారెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం మణుగూరు సిపిఐ కార్యాలయంలో మండల, పట్టణ కార్యవర్గ సభ్యులు సమావేశంలో మాట్లాడుతూ స్థానిక సంస్థలు ఎన్నికలలో పొత్తులు ఉన్న లేకున్నా పోటీలో సిపిఐ నిలుస్తుందని, గతంలో సిపిఐ స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించిన విషయం అందరికి తెలుసని,అధికారం ఉన్నా లేకున్న ప్రజల సమస్యలపై నిత్యం పోరాటం కొనసాగించిన సిపిఐ పార్టీని ప్రజలు గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సిపిఐ క్యాడర్ స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలన్నారు. సమావేశంలో సిపిఐ మణుగూరు మండల కార్యదర్శి జక్కుల రాజబాబు సీపీఐ పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్ రావు,యడారి రమేష్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి వై రాంగోపాల్,గిరిజన సమైక్య రాష్ట్ర ఉపాధ్యక్షులు సొందే కుటుంబరావు,సీనియర్ నాయకులు ఎస్కే సర్వర్, మంగి వీరయ్య, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష, కార్యదర్శులు రాయల భిక్షం, గడ్డం వెంకటేశ్వర్లు, కోశాధికారి కొత్తపల్లి సీతారాములు,మహిళ సమైక్య మండల కార్యదర్శి దుబ్బాక నిర్మల,కొడిమల సుజాత, పట్టణ సహాయ కార్యదర్శిలు తోట రమేష్, చింతల దశరథం, మండలసహాయ కార్యదర్శి వేర్పుల నరేష్, మాజీ సర్పంచ్ బాడిశ సతీష్, నోముల రవి, జగ్గు వీరన్న పాయం శ్రీను, వజ్జా వెంకటేశ్వర్లు, పులిగల రమేష్, అదెర్ల రాములు, మాజీ సర్పంచ్ పాయం కామరాజు,మాజీ ఎంపీటీసీపాయం లక్ష్మయ్య మామిడిపల్లి శ్రీను కన్నెబోయిన ప్రసాద్, రంజిత్,లక్ష్మారెడ్డి,సి హెచ్ ఉషారాణి, తదితరులు పాల్గొన్నారు.

## దారాను ఆశీర్వదించిన వేద పండితులు కామవరపు విజయ మారుతి శర్మ



దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్)- మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు పుట్టినరోజు సందర్భంగా వేడుకలలో పాల్గొన్న వేద పండితులు, దైవజ్ఞ, ఇంటర్నేషనల్ అవార్డు గ్రహీత, కామవరపు విజయ మారుతి శర్మ డి ఎం ఆర్ కాంప్లెక్స్ లో ఉన్న అమ్మవారి మండపం వద్ద భారీ కేకును కట్ చేసి పుట్టినరోజు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం ఈ క్రమంలోనే శాలువాతో ఘనంగా సన్మానించారు.

## ఘనంగా మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లికార్జునరావు పుట్టినరోజు వేడుకలు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్)- మండల కేంద్రానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు పుట్టినరోజు వేడుకలు బుధవారం డి ఎం ఆర్ కాంప్లెక్స్ వద్ద ఉన్న అమ్మవారి మండపం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు భారీ కేక్ కట్ చేసి ఘనంగా శు భాకాంక్షలు తెలిపారు. ఈ క్రమంలోనే దారా మల్లికార్జునరావు పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం ఆనవాయితీగా వస్తున్న స్థానిక గ్రామపంచాయతీ కార్మికులకు బట్టలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు దారా అభిమానులు శాలువాలతో ఆయనను ఘనంగా సన్మానించారు. పుట్టినరోజు కార్యక్రమానికి అధిక సంఖ్యలో స్థానికులు, తారా మల్లికార్జునరావు స్నేహితులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
గురువారం 02, అక్టోబర్ 2025

# ఎమ్మెల్యే కోరం నేతృత్వంలో ఇల్లందు వైభవం ఉట్టిపడేలా దసరా వేడుకలు

-ముఖ్యఅతిథిగా హాజరుకానున్న మంత్రి పొంగులేటి
-నియోజకవర్గ ప్రజానికం అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయండి
-ఇల్లందు ఎమ్మెల్యే కనకయ్య



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- దసరా పండగ సందర్భంగా ప్రతిఏటా ఇల్లందులో నిర్వహించే ఉత్సవాలకు మున్సిపాలటి పరిధిలోని సింగరేణి పాఠశాల మైదానం వేదికగా మారింది. ఈ మేరకు నేడు నిర్వహించే జమ్మి వేడుకకు రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరవుతున్నారు. ఈ సందర్భంగా బుధవారం పట్టణంలోని జెకె సింగరేణి మైదానంలో జరుగుతున్న ఏర్పాట్లను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరిశీలించారు. ప్రఖ్యాతిగాంచిన జమ్మి వేడుకకు సుదూర ప్రాంతాల నుండి హాజరయ్యే ప్రజానికానికి ఇబ్బందులు కలుగకుండా చుడాలని మున్సిపాలటి అధికారులను ఎమ్మెల్యే కోరం ఆదేశించారు. ఈసారి వేడుకలు రెట్టింపు ఉత్సాహంతో అత్యంత ఘనంగా జరగనున్నాయని ఈ వేడుకకు పలువురు సినీ, జబర్దస్త్ కళాకారులు హాజరవుతున్నారని ఈ జమ్మి వేడుకకు నియోజకవర్గ ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కనకయ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రాంబాబు, టౌన్, మండలపార్టీ అధ్యక్షులు దొడ్డా డానియల్, పులిసైదులు, టౌన్ ఉపాధ్యక్షుడు సుదర్శన్ కోరి, టౌన్ కార్యదర్శి జాఫర్, నాయకులు మాడుగుల సాంబమూర్తి, బోళ్ళ సూర్యం, చిల్లా శ్రీను, గండె సదానందం, తాటి బిక్షం, చెన్నూరి శ్రీను, చెన్నూరి క్రిష్ణ, దండుగుల శివ, సతీష్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలపై బీఆర్ఎస్, భాజపాలకు చిత్తశుద్ధి లేదు

-బీసీ రిజర్వేషన్ బిల్లుపై ఇరుపార్టీల కపటప్రేమ
-బీసీ రిజర్వేషన్ ను పరోక్షంగా అడ్డుకుంటున్న భాజపా, బీఆర్ఎస్ పార్టీలు
-బీసీ రిజర్వేషన్ రేవంత్ సర్కార్ అమలు చేయడం తథ్యం
-ఏఐసీసీ జాతీయ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్



ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- బీసీ రిజర్వేషన్ బిల్లు ఆలస్యం కావడానికి భాజపా, బిఆర్ఎస్ పార్టీలు కారణమని పరోక్షంగా బిల్లును అడ్డుకునేందుకు హైకోర్టులో అప్పీలు చేయిస్తున్నారని ఇది బీసీ బిడ్డలు గమనించాలని ఏఐసీసీ నేషనల్ కోఆర్డినేటర్ ఖాజా గౌస్ మొయినుద్దీన్ తెలిపారు. ఈ మేరకు ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ..బీసీ రిజర్వేషన్ పై భాజపా, బీఆర్ఎస్ పార్టీలు ద్వంద వైఖరి అవలంబిస్తూ యావత్ బీసీ బిడ్డలను మోసం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీల కోసం ఇప్పటివరకు ఈనాడు కనీస ఆలోచన చేయని ఈ పార్టీలు నేడు ప్రజలు మెచ్చిన ప్రజా ప్రభుత్వంపై బురద చల్లటం వారి అవివేకానికి నిదర్శమని ఎద్దేవ చేశారు. నిజంగా బీసీల పట్ల చిత్తశుద్ధి ఉన్నా ఏమాత్రం మమకారం ఉన్నా బీసీ బిల్లు ఆపడానికి చూడరని హైకోర్టులో పరోక్షంగా ఇటువంటి అడ్డుపుల్లలు వేయరని బీసీల పట్ల చిత్తశుద్ధి లేదని ఆగ్రహం వెళ్లగక్కారు. ఇప్పటికే బీసీ బిల్లుకోసం 42శాతం రిజర్వేషన్ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని కానీ ప్రతిపక్ష స్వార్ధపూరిత పార్టీలు బీఆర్ఎస్, భాజపాలు ఆటలు ఆడుతూ పరోక్షంగా మాత్రం ఈ బిల్లు రావొద్దని శతవిధాలా ప్రయత్నిస్తున్నాయని ఈ రిజర్వేషన్ అమలైతే ఎక్కడ కాంగ్రెస్ పార్టీకి ఇంకా మరింత మద్దతు ప్రజల్లో పెరుగుతోందనే అక్కసుతో ఈ దొంగ వైఖరి అవలభిస్తున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం బీసీల కోసం వారి అభ్యున్నతి కోసం కట్టుబడి ఉందని, ఈ విషయంలో అడ్డుకట్ట వేస్తూ దొంగవైఖరి అవలంభిస్తున్న ప్రతిపక్ష పార్టీలైన బీఆర్ఎస్, భాజపాల దోస్తీ మరోమారు బట్టబయలైందని బీసీ బిడ్డలందరూ ఈ విషయాలను నిశితంగా గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో ప్రజాక్షేత్రంలోనే బూటకపు భాజపా, బీఆర్ఎస్ పార్టీలకు గట్టిబుద్ధి చెప్పడం ఖాయమని అయన పేర్కొన్నారు.

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో స్థానిక సన్నాహాక సమావేశం

చుంచుపల్లి, సూర్య (మేజర్న్యూస్)-మండలంలోని విద్యానగర్ గ్రామపంచాయతీ పరిధిలో గల రెవిన్యూ మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో బుధవారం స్థానిక ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదులుగా పాల్గొన్న మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దేవిప్రసన్న, రాష్ట్ర నాయకులు జెవిఎస్ చౌదరి, ఆళ్ల మురళి మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో పార్టీ ఎవరిని అభ్యర్థి గా నిర్ణయిస్తే వారి గెలుపు కోసం సమిష్టిగా కృషి చేసి ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాల్సిన భాద్యత అందరిదన్నారు. ఖచ్చితంగా పార్టీ అభివృద్ధికి కృషి చేసిన వారికి, గతంలో జరిగిన అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ, సింగరేణి యూనియన్ ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేసి కష్ట పడ్డవారికే ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రజాభిమానం ఉన్న వారికే టికెట్లు వస్తాయని స్పష్టం చేశారు. కష్టపడి పనిచేసే కార్యకర్తల ముఖంలో ఆనందం చూడాలన్న ఆలోచన అధిష్టానం దృష్టిలో ఉందని, సమన్వయంతో పని చేసే వారికి పార్టీ ప్రాధాన్యం ఇస్తుందన్నారు.



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

-పాల్గొన్న ఎమ్మెల్యే జారె



అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వారావుపేట మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రక్తదానం చాలా విలువైనదన్నారు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని ప్రతి ఆరోగ్యవంతుడూ సమయానికి రక్తదానం చేస్తే ఎన్నో ప్రాణాలు రక్షించబడతాయన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్లో గతంలో విశిష్ట సేవలు అందించిన పెద్దలను ఘనంగా సన్మానించారు. పిల్లల కోసం లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కు ఎమ్మెల్యే ప్రారంభించి చిన్నారులు ఆనందంగా ఆడుకునే వాతావరణం కల్పించినందుకు లయన్స్ క్లబ్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్ర రావు, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర. లయన్స్ సభ్యులు. స్థానిక నాయకులు. తదితరులు పాల్గొన్నారు.



## సెప్టెంబర్ నెల బొగ్గుఉత్పత్తి వివరాలు వెల్లడించిన జీఎం



-ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)- ఇల్లందు ఏరియా సెప్టెంబర్ నెల బొగ్గుఉత్పత్తి వివరాలను స్థానిక జిఎం కార్యాలయంలో బుధవారం ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో ఏరియా జియం వి.కృష్ణయ్య తెలిపారు. సెప్టెంబర్-2025 నెలకు నిర్దేశించిన బొగ్గుఉత్పత్తి 4.42 లక్షల టన్నులకుగాను 1.88 లక్షల టన్నుల బొగ్గుతీసి మొత్తం 43 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.11 లక్షల టన్నుల బొగ్గును రైల్వేమార్గం ద్వారా, 0.69 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్సిహెచ్పి ద్వారా 1.16, ఇల్లందు ఏరియాలో మొత్తం 1.96లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందన్నారు. సెప్టెంబర్ నెలలో మూడురేకుల ద్వారా బొగ్గురవాణా చేసామని తెలిపారు. అదేవిధంగా ఇల్లందు ఏరియాకు కేటాయించిన వార్షికబొగ్గు లక్ష్యం 18.83 లక్షల టన్నులకుగాను 12.54 లక్షల టన్నులు బొగ్గుఉత్పత్తి చేసి 67శాతంతో ఉన్నామనీ వెల్లడించారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషిచేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులు, ఉద్యోగులకు జియం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## దుర్గమ్మ తల్లి దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

-వనమా రాఘవ
-అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వనమా రాఘవ



చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) - మండలంలోని నంద తండ గ్రామపంచాయతీ పరిధిలో గల హౌసింగ్ బోర్డు బంజారాహిల్స్ కాలనీలో దుర్గామాత నవరాత్రుల మండపాన్ని సందర్శించి, పూజలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, సీనియర్ నాయకులు, కాంట్రాక్టర్ కోటేశ్వరరావు, చుంచుపల్లి మండల యూత్ అధ్యక్షులు కన్ని, బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ సుజాత, భీముడు, బొమ్మిడి రమాకాంత్, అశోక్, అమరేందర్, శ్రీనివాస్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..



దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) - విజయదశమి సందర్భంగా మాజీ జెడ్పిటిసి, ఖమ్మం ఉమ్మడి జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు మండల ప్రజలకు గురువారం విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఇటువంటి అవాంతరాలు జరగకుండా ప్రజలు నిత్యం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు.

సూర్య www.suryaa.com

గురువారం 2, అక్టోబర్, 2025

# దసరా ఉత్సవాల్లో జాగ్రత్తగా ఉండండి : డీఎస్పీ చంద్రభాను



**ఇల్లందు, ఆర్సి సూర్య (మేజర్ న్యూస్) –** నేడు ఇల్లందు పట్టణంలో జరిగే దసరా ఉత్సవాల్లో ప్రజలు జాగ్రత్త వహించాలని డిఎస్పి చంద్రభాను అన్నారు. బుధవారం డిఎస్పి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. స్థానిక సింగరేణి కాలరీస్ హై స్కూల్ గ్రౌండ్ లో జరిగే ఉత్సవాలకు చుట్టుపక్కల ప్రజలు తండోపతండాలుగా వస్తుంటారని, వీరిలో దొంగలు కూడా ఉంటారని ఆయన అన్నారు. అపరిచిత వ్యక్తులు ఎవరైనా వచ్చి సహాయం కోరినట్లయితే స్పందించ వద్దని, మాయ మాటలు చెప్పి ఆభరణాలను లాక్కుని ప్రయత్నం చేస్తారని అన్నారు. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అదేవిధంగా పట్టణంలోని రౌడీ షీటర్ లకు కూడా కౌన్సిలింగ్ ఇచ్చామని, ఆకతాయిలు ఎవరైనా వేధిస్తే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేయాలని సూచించారు. ఉత్సవాల మహోజరయ్యే ప్రజలు తమ పిల్లలను జాగ్రత్తగా దగ్గర ఉంచుకోవాలని, ద్విచక్ర వాహనాలపై ముగ్గురు, నలుగురు వెళుతున్నారని, ఏదైనా ప్రమాదం సంభవిస్తే బాధపడేది తల్లిదండ్రులే కాబట్టి పిల్లలకు వాహనాలు ఇవ్వవద్దని సూచించారు. ముఖ్యంగా బంగారు ఆభరణాలు ధరించే మహిళలు తగిన రక్షణతో ఉత్సవాలకు హాజరుకావాలని, స్నాచర్లు కంటపడితే వెంటనే పోలీసులు తెలియజేయాలని కోరారు. ఈ సమావేశంలో ఇల్లందు స్టేషన్ హౌస్ ఆఫీసర్ తాటిపాముల సురేష్ కూడా ఉన్నారు.

# బతుకమ్మ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ...



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని గణేష్ పహాడ్ గ్రామంలో జరుగుతున్న దసరా ఉత్సవ సంబరాలలో భాగంగా బుధవారం స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పాల్గొని బతుకమ్మ ఆడుతున్న మహిళలతో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. ఈ క్రమంలోనే మండల ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే తో పాటు మండల కాంగ్రెస్ నాయకులు కోటగిరి సత్యంబాబు దంపతులు. గ్రామ మహిళలు పాల్గొన్నారు.

# ఎన్నికలు సజావుగా జరిగేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలి





### స్థానిక సంస్థల నిర్వహణపై ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం

### ఎన్నికల నియమావళి తప్పనిసరిగా పాటించాలని సూచన

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అసిస్టెంట్ డిస్ట్రిక్ ఎలక్షన్ అధారిటీ అధికారి,జూలూరుపాడు ఎంపీడీఓ తాళ్లూరి రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి లోని అంశాలను వివరించారు. ఎంపీడీఓ తాళ్లూరి రవి, మండల తాహాశిల్దార్ తూమాటి శ్రీనివాస్, జూలూరుపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాదావత్ రవి మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ మంగళవారం విడుదల చేసిందని, ఆరోజు నుంచే ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిందన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండలంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన,ప్రారంభోత్సవం,లబ్ధిదారులకు ఆర్థిక సహాయం వంటి కార్యక్రమాలను చేపట్ట వద్దని సూచించారు. ఎన్నికల ప్రచార కార్యక్రమాలను నిర్వహించేందుకు ఎన్నికల అధికారుల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. యజమాని అనుమతి లేకుండా ప్రైవేట్ బిల్డింగ్ లపై ఫ్లెక్సీ లు,ప్రచార పత్రాలను ఏర్పాటు చేయవద్దని, అధికారులు నిర్ణయించిన ప్రచారం సమయంలోనే అభ్యర్థులు ఎన్నికల ప్రచారం నిర్వహించుకోవాలని సూచించారు. ప్రచారానికి ఉదయం 10 నుంచి సాయంత్రం 6 వరకు,ర్యాలీ,మైక్ లకు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు అనుమతి ఉంటుందని తెలిపారు.కరపత్రాలపై ప్రచురణ కర్త పేరు ప్రింటర్ అడ్రస్ కాపీల సంఖ్య ఉండాలన్నారు. నామినేషన్ వేయడానికి లోపలకు ముగ్గురికి మాత్రమే అనుమతి ఉంటుందని పేర్కొన్నారు.ఎన్నికల రోజున పోలింగ్ స్టేషన్ కు 200 మీటర్ల దూరంలో వివిధ పార్టీల హెల్ప్ బూత్ లు ఉండాలని తెలిపారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నికలు సజావుగా జరిగేందుకు వివిధ రాజకీయ పార్టీలు సహకరించాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు మాలోత్ మంగీలాల్ నాయక్, రోకటి నరసింహారావు, బానోతు ధర్మ,భుక్య రమేష్,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ పార్టీ సంసిద్ధం కావాలి : సండ్ర వెంకట వీరయ్య.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** స్థానిక సండ్ర క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య సత్తుపల్లి రూరల్ మండల నాయకులతో సమావేశం నిర్వహించడం జరిగింది. స్థానిక ఎన్నికలకు బిఆర్ఎస్ నాయకత్వం సంసిద్ధం కావాలని, అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేయాలని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలంపై అవగాహన తెలుపుతూ ప్రచారం నిర్వహించాలని గ్రామస్థాయిలో నాయకత్వంతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసుకొని స్థానిక ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించుకోవాలని సూచించారు. స్థానిక ఎన్నిక నిర్వహణకు గ్రామస్థాయిలో ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ జడ్పిటిసి కూసంపూడి రామారావు, దొడ్డ శంకర్రావు, శిలపరెడ్డి హరికృష్ణ రెడ్డి , బొడ్డు శివ బాబు , వాసిరెడ్డి , నాగయ్య , నాగబత్తిని చంటి, క్యామ శ్యాంసన్, మోటపూతుల నాగేశ్వరరావు, తుంబూరు దామోదర్ రెడ్డి, కాలినేని వెంకటేశ్వరరావు, కొప్పుల అప్పారావు, కొడిమెళ్ళ అప్పారావు, పురుషోత్తం, వాడే కృష్ణారావు,మోదుగు పుల్లారావు తదితరులున్నారు.

# ధర్మ విజయానికి ప్రతీక విజయదశమి

### -జిల్లా ప్రజలకు విజయ దశమి పండుగ శుభాకాంక్షలు తెలిపిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు



**ఖమ్మం, అక్టోబర్ 1 :** "ధర్మం అధర్మంపై గెలిచిన చారిత్రక ఘడియ%ఠొ% సత్యం అబద్ధాన్ని జయించిన పవిత్ర క్షణం%ఠొ% సమాజంలో మేలుకి మార్గం చూపిన శుభదినం %–% అదే విజయదశమి. ఈ మహత్తర పర్వదినం సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ, ధర్మబలం మన ప్రతి ఇంటిని కాపాడాలని ఆకాంక్షిస్తున్నాను" అని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. "విజయదశమి పండుగ మన భారతీయ సంస్కృతికి గర్వకారణం. రామచంద్రుడి బాణం రాక్షసత్వాన్ని నిర్మూలించినట్లే, మన జీవితాల్లోని చెడు, అబద్ధం, అన్యాయం తొలగిపోవాలని కోరుకుంటున్నాను. ధర్మాన్ని ఆశ్రయించినవారికి ఎప్పటికీ విజయం సొంతమవుతుందనే నమ్మకాన్ని ఈ పండుగ ప్రతి ఒక్కరికీ జ్ఞాపకం చేస్తుంది" అని తెలిపారు."దసరా పండుగ మనకు ఇచ్చే ప్రధాన బోధ ఏమిటంటే, ఎంతటి విఘ్నాలు ఎదురైనా సత్యాన్ని వదలకపోతే విజయం తప్పక దక్కుతుంది. దుర్గాదేవి శక్తి, రాముడి ధర్మబలం మనకు ఇచ్చే మార్గదర్శకం ఇదే. ఖమ్మం జిల్లా ప్రజలు ఐక్యతతో, ధైర్యసాహసాలతో ముందుకు సాగి అభివృద్ధి సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. ప్రజల శ్రేయస్సు కోసం బీజేపీ ఎల్లప్పుడూ అంకితభావంతో కృషి చేస్తుంది" అని నెల్లూరు కోటేశ్వరరావు స్పష్టం చేశారు. "ఈ విజయదశమి పండుగ ప్రతి ఇంటిలో ఆనందం నింపాలి. సమాజంలో చెడు తుడిచిపెట్టుకొని మేలే నిలవాలి. శాంతి, సమృద్ధి, సౌఖ్యం ప్రతి కుటుంబంలో వెల్లివిరియాలి" అని ఆకాంక్షించారు.ఖమ్మం ప్రజల ఐక్యత, శ్రేయస్సు, అభివృద్ధి కోసం విజయదశమి ఒక కొత్త ఆరంభమై నిలవాలని కోరుతూ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరు కోటేశ్వరరావు తన హృదయపూర్వక శుభాకాంక్షలను అందించారు.

# ఏఐపీకేఎంఎస్ డివిజన్ నూతన అధ్యక్ష కార్యదర్శులుగా సారా కిషోర్,గంట శ్రీనివాస్.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్ :** అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం సత్తుపల్లి నీలం రామచంద్రయ్య భవనంలో మంగళవారం కల్లూరు డివిజన్ ప్రథమ మహాసభ సందర్భంగా కల్లూరు డివిజన్ నూతన కార్యవర్గాని ఏనుకోవడం జరిగింది. అధ్యక్ష కార్యదర్శులుగా సారా కిషోర్, గంటా శ్రీనివాసరావు, వీరితో పాటు డివిజన్ ఉపాధ్యక్షులు గా కుంటా కృష్ణ, సహాయ కార్యదర్శి గా బైట సురేష్, కోశాధికారి గా గడ్డం వెంకన్న తో పాటు మరో 4 గురితో నూతన కమిటీ ఎన్ని కోవడం జరిగిందని ఏఐ పీకే ఎం ఎస్ జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు సారా కిషోర్, గంటా శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సర్కార్ వ్యవసాయ కార్మికులకు జీవన భృతి నెలకు 1000రూపాయలు ఇస్తామని హామీని ఇంతవరకు అమలు చేయలేదని, వ్యవసాయ కార్మికులకు సమగ్ర హ చట్టాన్ని అమలు చేయాలని, గ్రామీణ ఉపాధి హామీ కూలీలకు 200 రోజులు పని దినాలు కల్పించి రోజువారి కూలీగా 600 రూపాయలు ఇవ్వాలని, జాబ్ కార్డులు వ్యవసాయ కార్మికులకు అందించాలని మహాసభలలో తీర్మానాలు చేయటం జరిగిందని వారు తెలియజేశారు .

# రాబోయే తరానికి కాబోయే డాక్టర్

### వైద్య విద్యలో విద్యా కుసుమం ఎస్కె జాస్మిన్

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** విద్యా కుసుమం పరిమళించింది. మారుమూల చిన్న పల్లెటూరికి చెందిన ఎస్కె జాస్మిన్ ఎంబిబిఎస్ సీట్ సాధించింది. పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామంలోని గురువాయిగూడెం అనే చిన్న మారుమూల పల్లెటూరికి చెందిన చెందిన ఫోటోగ్రాఫర్ ఎస్ కే రంజాన్ వలి షాహిన్ ల కుమార్తె ఎస్.కె జాస్మిన్ 2025 నీట్ ఫలితాల్లో తెలంగాణ స్టేట్ ఉత్తమ ర్యాంక్ 4534 సాధించింది. కరీంనగర్ లోని ప్రతిమ మెడికల్ కాలేజీలో సిటు పొందింది. 4 వ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు గౌతమ్ స్కూల్లో, పదవ తరగతి జడ్పీహెచ్ఎస్ కాకరపల్లి, ఎలిటే మెడికల్ అకాడమీ లో ఇంటర్ విద్యను పూర్తి చేసింది. సాధారణ ఫోటోగ్రాఫర్ పేద కుటుంబంలో జన్మించిన జాస్మిన్ చిన్నతనం నుండే చదువుపై ఉన్న ఆసక్తి, శ్రద్ధను గ్రహించిన తండ్రి రంజాన్ వలి కూతురు జాస్మిన్ ని ప్రోత్సహించారు. తండ్రి ఆశలకు అనుగుణంగానే చిన్నతనం నుండే అన్ని తరగతులు ఉత్తమ ప్రతిభను కనపరస్తూ నీట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ తో మెడికల్ సీట్ ని సాధించింది. తన ఆశను, తల్లి దండ్రుల ఆశలను నెరవేర్చింది. రాబోయే తరాలకు కాబోయే డాక్టర్ అయింది.



# ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలి

**మాస్టర్ ట్రైనర్/ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్**

**నిబంధనల పట్ల ప్రతి అధికారి సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలి**

**నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించిన మాస్టర్ ట్రైనర్**






**ఖమ్మం సూర్య బ్యూరో:** ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని మాస్టర్ ట్రైనర్/ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్ అన్నారు. బుధవారం డిపిఆర్సి భవనంలో నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులకు, మాస్టర్ ట్రైనర్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాస్టర్ ట్రైనర్ జిల్లా ఉపాధి కల్పన అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ స్థానిక సంస్థల నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలో గల విధులు, హక్కులు, నిబంధనల గురించి సంపూర్ణ అవగాహన కల్గి ఉండాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమకు కేటాయించిన హ్యాండ్ బుక్ ఒకటికి రెండుసార్లు పరిశీలించాలని, ముఖ్యమైన నిబంధనలు మార్క్ చేసి పెట్టుకోవాలని అన్నారు. మనకు కేటాయించిన హ్యాండ్ బుక్ మనకు భగవద్గీత/ఖురాన్/బైబిల్ లాంటిదని, అందులోని నిబంధనలు తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. రిటర్నింగ్ అధికారులు నామినేషన్ ల స్వీకరణ, స్క్రూటినీ, ఉపసంహరణ గుర్తుల కేటాయింపు ప్రక్రియ జాగ్రత్తగా చేయాలని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ అరవింద కుంకుమధారిణి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 1 :** మున్సిపాలిటీ పరిధి ఎన్ఎస్పి క్రాస్ రోడ్ తిరువూరు వెళ్లే రోడ్డు ప్రక్కన ప్రముఖ శ్రీశ్రీశ్రీ మారెమ్మ అమ్మవారి సన్నిధిలో బతుకమ్మ సంబరాలలో భాగంగా భక్తులు ఈ విధంగా అర్చకులు నడుమ వేదమంత్రాలు తోపూజలు నిర్వహిస్తున్నారు. ముఖ అరవింద కుంకుమదారిణి...! మధించేను నీ ఎర్రని ఖడ్గం మహిషాసుర శిరస్సుని...!! కుంకుమ అర్చననే నీకు రక్తాభిషేకం కాగా...! త్రిశూలమే రక్తశులమై మహిషాసుర ఉదరాన్ని చీల్చగా పొంగేని రక్తధారాలు నీ దేహాన్ని అరుణవర్ణం వలె కప్పగా...!! మహిషాసురా రక్తమే నీ నుదుటిన ఎర్రని తిలకమై నిలిచెను.... తల్లీ..! మహిషాసుర మర్దినివై ఉగ్ర రూపి వై నీవు ఈ లోకాన్ని రక్షించగా శాంతించెను ఈ లోకం నీ చల్లని దీవెనలుతో...!! శాంతి శాంతి శాంతిహి...! రక్త రక్తమామం దేవి...!! జయహో మారెమ్మ దేవి జయహో...! అరుణ ఉగ్ర రూపిణీ జయహో...!! మహిషాసుర మర్ధిని దేవి జయహో...!!!

# నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలి





**అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**20 రోజులలో పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేయాలి**

**పెండింగ్ రా రైస్ డెలివరీపై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించిన అదనపు కలెక్టర్**

**ఖమ్మం సూర్య బ్యూరో :** నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం పెండింగ్ రా రైస్ డెలివరీ పై రైస్ మిల్లర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్‌పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లా నుంచి గత ఖరీఫ్ సీజన్ పెండింగ్ ఉన్న 11 వేల 500 మెట్రిక్ టన్నులు రా రైస్, బాయిల్డ్ రైస్ 3500 మెట్రిక్ టన్నులు రాబోయే 20 రోజుల పని దినాలలో ఎఫ్.సి.ఐ. కు రైస్ మిల్లర్లు సరఫరా చేయాలని అన్నారు.హౌరైస్ మిల్లర్లు రైస్ సరఫరా చేసేందుకు వీలుగా ఎఫ్.సి.ఐ. అధికారులు గోదాముల్లో స్పేస్ అందుబాటులో పెట్టాలని, గోదాములకు కనీస అప్రోచ్ రోడ్డు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ఖమ్మం జిల్లా నుంచి గత రబీ సీజన్ కు సంబంధించి పెండింగ్ ఉన్న 42 వేల మెట్రిక్ టన్నుల రైస్ డెలివరీకు రోజుకు 600 మెట్రిక్ టన్నుల సరఫరా దాటడం లేదని, దీనికి కారణాలను అదనపు కలెక్టర్ ఆరా తీశారు. రవాణా చార్జీలకు సంబంధించిన బిల్లులు రైస్ మిల్లర్లు శనివారం నాటికి అందిస్తే ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని అన్నారు. రైస్ మిల్లర్లు తమ పూర్తి సామర్థ్యం మేరకు మిల్లింగ్ నిర్వహించి నిర్ణీత లక్ష్యం మేరకు రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేయాలని అన్నారు.హౌమిల్లర్ల దగ్గర ఉన్న నాణ్యమైన గన్ని బ్యాగులను తీసుకునేలా చర్యలు చేపడతామని అన్నారు. పిడిఎస్ బియ్యాన్ని ఎవరు ఎట్టి పరిస్థితుల్లో కొనుగోలు చేయవద్దని, ఎవరైనా కొనుగోలు చేసినట్లు తెలిస్తే పీడీ యాక్ట్ నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. సన్న వడ్ల మిల్లింగ్ సామర్థ్యం, అందులో ఉన్న సమస్యలపై ప్రభుత్వానికి లేఖ రాయాలని అన్నారు. అక్రమ రేషన్ బియ్యం గుర్తింపుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఖరీఫ్ ధాన్యం కేటాయింపుల కోసం రైస్ మిల్లర్లు తప్పనిసరిగా 10 శాతం బ్యాంకు గ్యారెంటీ సమర్పించాలని అన్నారు. అనంతరం రైస్ మిల్లర్ల సమస్యలను తెలుసుకున్న అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈసమావేశంలోహౌజిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, ఎఫ్.సి.ఐ. అధికారులు, మిల్లర్ల అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మ రాజేశ్వర్ రావు, మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మరణించిన హోంగార్డుకు 34 లక్షల భీమా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం సూర్య బ్యూరో:** గత ఏడాది లో మాదారం నుండి ఖమ్మం విధులకు వెళ్తున్న ఖమ్మం యూనిట్ కు చెందిన హోంగార్డు చందర్ %౦+% 915 కు జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఈ నేపథ్యంలో యాక్సిస్ బ్యాంక్ సాలరీ అకౌంట్‌తో వచ్చే ప్రయోజనాలు మరియు ప్రమాద బీమా సొమ్ము రూ. 34 లక్షల చెక్కును పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా హోంగార్డు కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ఏ ఆర్ %రాఝు% సుశీల్ సింగ్, హోమ్ గార్డ్ %=ఆ% సురేష్, ఎం సురేష్ కుమార్ =క్లస్టర్ హెడ్) అరుణాభ (బ్రాంచ్ మేనేజర్ ) బి.మాన్సింగ్ (బ్రాంచ్ సేల్స్ మేనేజర్) జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు బంకా శ్రీను, మాజీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీ, జాతీయ ఉపాధ్యక్షులు 21 %జు%. వెంకటేశ్వర్లు, %రాజ +%. వెంకన్న, %ణ%. రమేష్, %జప్త%. నాగరాజు, కోశాధికారి నీరజ, %ణ%. రవిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో దుర్గాదేవి నిమజ్జనం నిర్వహించుకోవాలి

**వైరా సర్కిల్ ఇన్స్పెక్టర్: సాగర్**

**బినిర్వాహకులతో సమావేశం నిర్వహించిన: ఎస్ ఐ వీరేందర్‌బి**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో స్థానిక పోలీస్ స్టేషన్లలో ఎస్ ఐ వీరేందర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వైరా సి ఐ సాగర్ పాల్గొని మాట్లాడుతూ దేవీనవరాత్రి ఉత్సవాల ముగింపు నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని, డిజెలకు అనుమతి లేదని స్పష్టం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిభందనలు ఉల్లంఘించరాదని,చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్యా కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఎస్ ఐ వీరేందర్ మాట్లాడుతూ రామక్రిష్ణపురం,అనంతసాగర్, పాతర్లపాడు గ్రామాలు పోలీస్ నిఘాలో ఉన్నాయని అలజడులు సృష్టిస్తే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# స్వామి వారికి నిత్య ప్రసాదాలు నిమిత్తం 70,116 రూపాయలు అందజేసిన పోటు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) పోట్రు ప్రవీణ్ వారి కుటుంబ సభ్యులు

**పోట్రు ప్రవీణ్‌కు శాలువాలతో ఘన సన్మానం**

**పుల్లయ్య బంజర రోడ్లో అంగరంగ వైభవంగా శ్రీ దేవి శరన్నవరాత్రులు, బతుకమ్మ పండుగ సంబరాలు**





**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ అక్టోబర్ 1 :** మున్సిపాలిటీ పరిధి పుల్లయ్య బంజరు రోడ్ లో శ్రీదేవి శరన్నవ రాత్రులలో భాగంగా బతుకమ్మ సంబరాలు అంగరంగ వైభవంగా జరుపుకున్నారు ఈ దేవి శరన్నవరాత్రుల బతుకమ్మ సంబరాలు సందర్భంగా స్వామి వారికి నిత్య ప్రసాదాలు నిమిత్తం రూ.70,116 రూపాయలు పోట్రు లక్ష్మయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ (అధినేత) పోట్రు ప్రవీణ్ వారి కుటుంబ సభ్యులు కమిటీ సభ్యులకు అట్టి వితరణను అందజేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రవీణ్ హాజరయ్యారు అనంతరం ఆయనకు కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానం చేశారు ఇది ఒకటే కాకుండా ప్రతి సంవత్సరం కూడా పెనుబల్లి కల్లూరు తదితర మండలాలలో ప్రవీణ్ సేవా కార్యక్రమాలు చాలా చురుగ్గా చేస్తూ ప్రజలతో మమేకంగా ఉంటూ వారి సాధక బాధలను ఎప్పటి కప్పుడు తెలుసుకుంటూ ప్రతి నిత్యం వారికి అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు ఆయన చేస్తూ ఉన్నారు అంతే కాకుండా సొంత గ్రామమైనటువంటి యర్రబోయినపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఆయన ఎప్పటి కప్పుడు వెన్నంటూ ఉంటూ వారికి ప్రత్యక్షణం అందుబాటులో ఉంటూన్నారని గ్రామ ప్రజలు అంటున్నారు ఏ కార్యక్రమం చేసుకున్న అతన్ని కలిసిన వెంటనే ఆయన వారి సమస్యల పై ప్రత్యేక దృష్టి సారించి వారి సమస్యలను వేణు వెంటనే పరిష్కారం అయ్యే విధంగా చూస్తూ ప్రజల్లో మంచి ముద్ర వేసుకున్నారు ఈ కార్యక్రమంలో పోట్రు ప్రవీణ్ ప్రవీణ్ అభిమానులు శ్రీదేవి శరన్నవరాత్రులు కమిటీ సభ్యులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి..

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు సాయి గణేష్ నగర్ నందు వెంకటేశ్వర స్వామి గుడి సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. రాత్రి సుమారు 12 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తిని వాహనం ఢీ కొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. శవం గుర్తించలేని విధంగా ఉండటం వల్ల అట్టి మగ వ్యక్తికి సుమారు 55 నుంచి 60 ఏళ్ల వయసు కలిగి రెడ్ కలర్ టీ షర్టు, బ్లూ అండ్ వైట్ లైన్స్ లుంగీ కలిగి ఉన్నాడు. సమాచారం తెలుసుకున్న రూరల్ పోలీసులు శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ సీఐ ఎం. రాజు తెలిపారు.

సూర్య
గురువారం 2, అక్టోబర్, 2025

# ఎంపీ వద్దిరాజు తెలంగాణ ప్రజలకు దసరా శుభాకాంక్షలు



దసరా పండుగ (విజయదశమి)సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ వారందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో ముఖ్యమైన పండుగగా జరుపుకునే దసరా విశిష్టతను ప్రపంచానికి చాటి చెబుతూ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు జమ్మి చెట్టును రాష్ట్ర వృక్షంగా, పాలపిట్టను రాష్ట్ర పక్షిగా ప్రకటించిన విషయాన్ని తన సందేశంలో ఎంపీ రవిచంద్ర గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కేసీఆర్ నాయకత్వాన జరిగిన మహోద్యమంలో బతుకమ్మ,దసరా పండుగలు కూడా ప్రజలకు మరింత స్ఫూర్తినిచ్చాయని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.విజయదశమి పర్వదినం సందర్భంగా తెలంగాణ వాసులు,దేశం నలుమూలల,పలు దేశాలలో నివసిస్తున్న, స్థిరపడిన తెలంగాణ బిడ్డలందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. దుర్గామాత కరుణా కటాక్షాలతో తెలంగాణ బిడ్డలందరికి మంచి జరగాలని,సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎంపీ వద్దిరాజు అభిలషించారు.

## మున్నూరు కాపులు ఐక్యం గా ముందుకు సాగాలి: ఆర్జేసి కృష్ణ



మున్నూరు కాపు కులస్తులు మిగతా బీసి కులస్తులను కలుపుకొని ముందుకు సాగాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపు నిచ్చారు. బుధవారం సంఘం ముఖ్య నాయకుల సమావేశం ఆయన నివాసం లో జరిగింది.ఈ సందర్భంగా సంఘం 29,30,31,35,36 డివిజన్ల నూతన కమిటీలను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు.అనంతరం కృష్ణ మట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో మా ఓట్లు.. మాకే అనే నినాదంతో బీసీ లను కలుపుకొని బీసీ,మున్నూరు కాపు కులస్థుల గెలుపు కు కృషీ చేయాలన్నారు. రాజకీయ పార్టీలు కూడా బీసీ, మున్నూరు కాపు కులస్తులకు జనాభా దామాషా ప్రకారం సీట్లు కేటాయించాలన్నారు. అప్పుడే తమ మద్దతు వారికి ఉంటుందని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమం లో కొత్తా సీతారాములు, కనకం జనార్దన్, మెంతుల శ్రీశైలం,మలిశెట్టి వెంకటేశ్వర్లు , మూలగుండ్ల శ్రీహరి, పెళ్ళూరి విజయ్ కుమార్, శ్యామ్, యర్రా అప్పారావు, నూనె శశిధర్, మాటే టి రవి,రేణుక, శోభా రాణి తదితరులు పాల్గొన్నారు.

## కేకెసి జిల్లా అధ్యక్షులు గాఎన్నికైన సిహెచ్ విప్లవ కుమార్ కు సన్మానం:శెట్టి-పసుపులేటి



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ద:** కాంగ్రెస్ పార్టీ అనుబంధ అఖిల భారత అసంఘటిత కార్మికుల ఉద్యోగుల కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గా సిహెచ్ విప్లవ కుమార్ పటేల్ ఎన్నికైన సందర్భం పురస్కరించుకుని స్థానిక మున్నూరు కాపు హాస్టల్ నందు మున్నూరు కాపు రాష్ట్ర- జిల్లా నాయకుల సమక్షంలో సన్మానం చేయడం జరిగింది.. జివివిఎచ్ నరసింహారావు అధ్యక్షతన జరిగిన సభలో మున్నూరు కాపు రాష్ట్ర మరియు జిల్లా నాయకులు పొదిల రవికుమార్,శెట్టి రంగారావు,పసుపులేటి దేవేందర్,కనిశెట్టి నర్సయ్య,కార్పోరేటర్లు చామకూరి వెంకట నారాయణ,రాపర్తి శరత్ మరియు కేదాసు నర్సయ్య మాట్లాడుతూ చిన్న వయసులోనే పెద్ద బాధ్యత రావడం దానికి కారకులైన డిప్యూటీ సిఎమ్ శ్రీ మల్లు బట్టి విక్రమార్క స్థానిక మంత్రులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి మరియు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ పువ్వాటళ్ల దుర్గా ప్రసాద్ కు ధన్యవాదాలు తెలియచేస్తూ విప్లవ్ కుమార్ కు మరియు వర్కింగ్ ప్రెసిడెంట్ మెరుగు వెంకటనారాయణకు అభినందనలు తెలియచేసి సన్మానం చేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో సముద్రాల శ్రీనివాసరావు, కర్నాటి సోమయ్య, దేవిశెట్టి వెంకటేశ్వర్లు, చౌడం నరసింహారావు, మాటేటి రవి, కోనేటి నారాయణ, కాసిన్ని శ్రీనివాసరావు,తిరుమలశెట్టి జయప్రకాశ్,ఆర్ కె నాయుడు, బీరెడ్డి రమేష్, రాము , బ్రహ్మం, జంగిపల్లి ప్రసాద్, సిద్దెల నగేష్ మరియు ఆయా అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు..

# ఘనంగా ఏలూరి పుట్టినరోజు వేడుక...

### టి జి ఓస్ కార్యాలయం లో ఘనంగా నిర్వహించిన సంఘం...



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల ఆత్మబంధువు ఉద్యోగుల సంక్షేమానికై అలుపెరగని పోరాడుతున్న మనందరి బాంధవుడు ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు బుధవారం టీజీవో భవనం నందు టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి మరియు కార్యవర్గ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిగింది .. మొదటగా వారిని టి జీవో కార్యవర్గం ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ సంఘ నాయకులు మహిళా ఉద్యోగులు పువ్వులతో పూల వర్షం కురిపించుకుంటూ స్వాగతం తెలియజేయడం జరిగింది. ఖమ్మం జిల్లా సకల ఉద్యోగుల సమక్షంలో కేక్ కటింగ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా టీజీవో రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ నా అభివృద్ధిలో నాకు ఏ సమస్య వచ్చినా ఆ సమస్యలు నా ఎదుగుదలలో నేను తీసుకున్న పోరాట నిర్ణయాలకు ఉద్యోగుల సంక్షేమానికై ఏ పిలుపు ఇచ్చిన ఆ పిలుపు మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగులు మరియు పెన్షనర్స్ సకల ఉద్యోగులు నన్ను సాదరంగా స్వీకరించడం జరిగింది. నేను ఈ రోజున ఈ స్థాయిలో ఉన్నాను అంటే దానికి కారణం నా రాష్ట్ర సకల ఉద్యోగులు పెన్షనర్స్ ఉమ్మడి ఖమ్మం జిల్లా ఉద్యోగిని ఉద్యోగులు.. ప్రభుత్వం ఏర్పడిన సంవత్సరం నర కాలంలో మనము అనేక అడుగులు ముందుకు వేయడం జరిగింది. అందులో భాగంగా అనేక డిపార్ట్మెంట్లలో ప్రమోషన్స్ ఇప్పించడం జరిగింది 317 జీవో ద్వారా ఉద్యోగులు కొంత ఊరట కల్పించడం జరిగింది అదేవిధంగా గత 12 సంవత్సరాలుగా నిర్జీవంలో ఉన్న జాయింట్ కౌన్సిల్ నీ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత మనం సాధించుకోవడం జరిగింది. అంతేకాదు పిఆర్సి డిఏలు ప్రమోషన్స్ సిపిఎస్ రద్దు ఉద్యోగుల హెల్త్ కార్డ్స్ వాటిపైన నిరంతరం సంబంధిత మంత్రులను డిప్యూటీ సీఎం ని ముఖ్యమంత్రివర్యులు నీ అదేవిధంగా సంబంధిత హై లెవెల్ ఆఫీసర్స్ ని కలిసి వాటిని సాధించుకోవడంలో ముందుకు నడుస్తున్నాను. ఖమ్మం లో ఉద్యోగుల ఇండ్ల విషయంలో రాజీలేని పోరాటం చేయడం జరిగింది.. మనందర ఐక్యత తో ఈ రోజున రాజీవ్ స్వగృహ అపార్ట్మెంట్స్ సాధించుకోవడం జరిగింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పనిచేస్తున్న సకల ఉద్యోగులు కి స్టేట్ సెంట్రల్ ఉద్యోగులకు కూడా రిటైర్డ్ ఎంప్లాయిస్ కూడా మనం అవకాశాన్ని కల్పించడం జరిగింది ఈ విషయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులకు మరియు డిప్యూటీ సీఎం కి ముఖ్యమంత్రివర్యులకి మీఅందరి తరపున కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా టి జి ఓస్ జిల్లా మాజీ అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టిఎన్జీవో అధ్యక్షులు మరియు ఐకాస చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెనా శ్రీనివాస్, టీజీవో జిల్లా ట్రెజరర్ కొండపల్లి శేషు ప్రసాద్ హౌస్ బిల్డింగ్ సొసైటీ అధ్యక్షులు కట్టా కిషోర్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ తెలంగాణ గెజిటెడ్ మహిళా విభాగం రాష్ట్ర కో చైర్మన్ శ్రీమతి పి సుధారాణి శ్రీమతి జి ఉషాశ్రీ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్ బాలకృష్ణ తాళ్లూరి శ్రీకాంత్ రాధాకృష్ణ దుర్గాప్రసాద్ తెలంగాణ రెవెన్యూ సర్వీస్ అసోసియేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి కార్యదర్శి పుల్లయ్య టీఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వారపల్లి నాగేశ్వరరావు అధ్యక్షులు ఎస్కే రంజాన్ పిఆర్టియు జిల్లా అధ్యక్షులు కట్టా కిషోర్, మాజీ అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు, మధు టి పి టి ఎఫ్ రాష్ట్ర బాధ్యులు విజయ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెంగళరావు, ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు జిల్లా అధ్యక్షులు యాదగిరి మన్సూర్ నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు బిక్క నాయక్ కార్యదర్శి వెంకటరమణ ప్రభుత్వ డైవర్ల సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు కార్యదర్శి వేణుగోపాల్ తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య సుబ్బయ్య ఆలిండియా పెన్షనర్స్ అధ్యక్షులు కళ్యాణం నాగేశ్వరరావు తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య ఖమ్మం జిల్లా సిపిఎస్ సంఘ నాయకులు చంద్రకంటి శశిధర్, తదితరులు పాల్గొన్నారు

# దుర్గంబకు ప్రత్యేక పూజలు





**భజనలతో హోరెత్తించిన దీక్ష దారులు**

**ప్రత్యేక హోమాలు అఖండ దీపారాధనతో నైవేద్యం సమర్పణ**

**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** ఖమ్మం నగరం పాకబండ బజార్లో బేడ బుడగ జంగాలు ఏర్పాటు చేసిన దుర్గాదేవికి బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దసరా నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా కుల పెద్దల సమక్షంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి ప్రతిరోజు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. వందలాదిమంది భవాని మాలను ధరించి ప్రతిరోజు గీతా లాపనలు, భజనలతో ఎంతో నిష్టగా పూజలు నిర్వహిస్తూ అమ్మవారిని ఆరాధిస్తున్నారు.



బుధవారం ప్రత్యేకంగా హోమం నిర్వహించి అఖండ దీపారాధనతో నైవేద్యం సమర్పించి ఘనంగా నవరాత్రి ఉత్సవాలను జరుపుతున్నారు. ఈ సందర్భంగా కుల పెద్దలు మాట్లాడుతూ తమ కుల దైవం దుర్గామాతను పూజించటం అనాదిగా వస్తున్న ఆచారంగా భావిస్తున్నామన్నారు. తమవారు జీవనాధారం కోసం వివిధ ప్రాంతాలకు వెళుతుంటారని ఎక్కడ ఉన్నప్పటికీ నవరాత్రి ఉత్సవాలకు అమ్మవారిని పూజించేందుకు ఎక్కువమంది వస్తారని తెలిపారు. అందరి సహకారంతో గత మూడు సంవత్సరాల నుంచి భారీ ఎత్తున అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్టు వారు తెలిపారు. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారి నిమజ్జనంకు ముందు అన్నదాన కార్యక్రమంతో పాటు నిమజ్జనం తర్వాత మరొకసారి అంటే రెండుసార్లు కులస్తులతో పాటు సమీపంలోని కుటుంబీకులను ప్రత్యేకంగా ఆహ్వానించి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం ఇక్కడ ప్రత్యేకత అని వెల్లడించారు.

## రహదారి ప్రమాదంలో వ్యక్తి మృతి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 1)మండల కేంద్రానికి దగ్గర్లో రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాల్కై మృతి చెందిన ఘటన సింగరేణి మండలం రావోజీతండా గ్రామం వద్ద బుధవారం చోటుచేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... పేరుపల్లికి చెందిన సిరికొండ కృష్ణ టీవీఎస్ మోపెడ్పై కారేపల్లి నుంచి పేరుపల్లికి వెళ్తున్నాడు. పేరుపల్లి నుండి కారేపల్లికి వస్తున్న కారు రావోజీతండా మూలమలుపు వద్ద ఎదురెదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో టీవీఎస్పై ప్రయాణిస్తున్న సిరికొండ కృష్ణకు కాలు విరికి ఎముక విడిపోయి తీవ్రగాయాల్కైనాయి. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్సై సాయిన్ని నవిత బాధితుడి ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతు సిరికొండ కృష్ణ మృతి చెందాడు.దీనికి



సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# క్రమశిక్షణ తో ఉన్నతస్థానం సాధించాలి

**ఎసిపిఎస్విరమణమూర్తి**

**ఖమ్మం, అక్టోబర్ 1 :** సమయపాలన, క్రమశిక్షణ తో విద్యార్థులు ఉన్నతస్థానాలు సాధించాలని ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎస్విరమణమూర్తి కోరారు. డోర్నకల్ కు చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన చెరుకుపల్లి విశాలి తన విద్యకు చేయూత కై ఆర్థికసహకారాన్ని పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్యను అభ్యర్థించింది. ఇంజనీరింగ్ చదువుతున్న నిరుపేద విద్యార్థిని చెరుకుపల్లి విశాలి ఉన్నత విద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ చేయూతగా అందిస్తున్న ఇరవైవేల రూపాయలు చెక్కును ఏసిపిరమణమూర్తి, బుధవారం



అందజేసారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ పరిశపుల్లయ్య, విశ్రాంత హెల్త్ సూపర్వైజర్ కేజిపుష్పవల్లి, విద్యార్థిని తల్లి చెరుకుపల్లి స్వరూప,నాగబాబు తదితరులు పాల్గొన్నారు.







# భీమా జ్యువెలర్స్ వారి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం





**ఖమ్మం, అక్టోబరు 1 :** జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా భీమా జ్యువెలర్స్ వారి ఖమ్మం వైరా రోడ్ షోరూం నందు రక్తదాన శిబిరం ఏర్పాటు చేసారు . ఈ కార్యమానికి ముఖ్య అతిథి గా డాక్టర్ రాజశేఖర్ (డి సి హెచ్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదానం చేయడం నిర్జీవమవుతున్న మనిషికి జీవాన్ని, జీవితాన్ని దానం చేయడం! రక్తదానం చేయండి... మానవత్వాన్ని కాపాడండి అని రోడ్డు ప్రమాదాల్లో క్షతగాత్రులకు రక్తం ఎంతో అవసరమవుతుందని, దాతల నుండి సేకరించిన రక్తాన్ని వారికి అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడుతుందని ,ఒకరి రక్తదానం ద్వారా 6 గురి వ్యక్తులను ప్రాణాపాయం నుండి కాపాడవచ్చున్నారు. రక్తం నుండి ప్లాస్మా, ప్లేట్ లెట్లు, ఎర్ర,తెల్ల రక్త కణాలు వంటి కంపోనెంట్లు అందించవచ్చున్నారు. సుమారు 20 మంది రక్తదానం చేసారు. రక్త దాతలకు డాక్టర్ రాజశేఖర్ సర్టిఫికేట్స్ అందజేశారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ మెహన్ కృష్ణ , డిప్యూటీ మేనేజర్ గొలుసు లింగ స్వామి, హలీమ్, శివ భీమా జ్యువెలర్స్ సిబ్బంధి పాల్గొన్నారు












# ఖమ్మం జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి పువ్వాడ

**ఓటమి నుంచి ప్రజల జీవితాలు విజయం సాధించాలని కోరుకున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ .**

**ఖమ్మం సూర్య ప్రతినిధి :** దసరా పండుగ విశిష్టతను గౌరవిస్తూ.. జమ్మి చెట్టును రాష్ట్ర వృక్షంగా, పాలపిట్టను రాష్ట్ర పక్షిగా, నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని ఈ సందర్భంగా మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గుర్తు చేశారు.తాము ఎంచుకున్న లక్ష్యాలను చేరుకుని, నిత్య శుభాలతో ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు నిండేలా దీవించాలని దుర్గా మాతను అజయ్ కుమార్ ప్రార్థించారు.









# స్థానిక సంస్థల్లో బిఆర్ఎస్ విజయకేతనం ఎగర వెయ్యాలి

- అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు
- గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీలు ఎమ్మెల్యే అభ్యర్థితో సమానం
- అన్ని స్థానాలు గెలుచుకొని కేసీఆర్ కు కానుకగా ఇద్దాం





చంద్రుగొండ,సూర్య (మేయర్ న్యూస్) - వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగరవేసి కెసిఆర్ కు కానుకగా ఇద్దామని అశ్వారావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం దామరచర్ల ఎస్ఆర్ గార్డెన్ లో చంద్రుగొండ మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వరావుపేట మాజీ శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కానీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారం చేపట్టిన తర్వాత ప్రజలకు మొండి చేయి చూపించిందన్నారు. ముఖ్యంగా రైతులకు యూరియా ఇవ్వటంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందన్నారు. వృద్ధులకు రూ 4 వేలు పింఛన్లు, మహిళా శక్తి పథకం కింద రూ 2500, విద్యార్థులకు సైకిల్లు, నిరుద్యోగ భృతి, తులం బంగారం, రుణమాఫీ, ఇలా అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలు గమనిస్తున్నారన్నారు. ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వానికి కర్రు కాల్చి వాత పెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొనే ఎప్పుడో జరగాల్సిన స్థానిక సంస్థలను వాయిదా వేసుకుంటూ పబ్బం గడుపుతున్నారన్నారు. అందులో భాగంగానే బీసీ రిజర్వేషన్ అంటూ మాయ మాటలు చెబుతూ అటు బీసీ ప్రజలను, ఇటు బడుగు వర్గాలను మోసం చేస్తున్నారన్నారు. కావున బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సమన్వయంతో పనిచేసి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పేలా అన్ని స్థానాలు గెలిచి కెసిఆర్ కు కానుకగా ఇద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు దారా వెంకటేశ్వరరావు, సంగొండి రాఘవులు, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, సొసైటీ డైరెక్టర్లు ఉన్నం నాగరాజు, రామిశెట్టి సరళ, గుగులోత్ రాందాస్, మండల నాయకులు నరుకుల్ల వాసు, గాదె లింగయ్య, సూర వెంకటేశ్వర్లు, బీరకాయల వెంకటేశ్వర్లు భూపతి రమేష్, రామారాజు, కేలోత్ శ్రీనివాస్ నాయక్, పాండ్ల అంజన రావు, పూసం వెంకటేశ్వర్లు, బడికల శ్రావణ్, పత్తిపాక వెంకటేశ్వర్లు, సయ్యద్ గఫార్, యాకూబ్, భూపతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో ఒంటరి పోరుకు సిద్ధమైన సిపిఎం

-పార్టీకి ఆదరణ ఉందన్న జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్




జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)- త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ ఎన్నికల్లో సిపిఎం పార్టీ ఒంటరిగా పోటీ చేస్తుందని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కంగాల బుచ్చయ్య భవన్ సిపిఎం పార్టీ కార్యాలయంలో భానోత్ మధు అధ్యక్షతన మండల కమిటీ సమావేశం నిర్వహించారు. మావేశంలో శ్రీధర్ మాట్లాడుతూ సిపిఎం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఒంటరిగానే పోటీలో ఉంటుందన్నారు. జూలూరుపాడు మండలలో నాడు అనేక గ్రామ పంచాయితీలను ఎంపీటీసీ స్థానాలలో పోటీ చేసి గెలిచామని,గ్రామాల్లో సిపిఎం పార్టీకి ప్రజల మద్దతు ఉందని తెలిపారు. తమ నాయకులు,కార్యకర్తలు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలపై పోరాటం చేసి పరిష్కారం అయ్యే విధంగా చూసామని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో ప్రజలు సిపిఎం కు పట్టం కట్టేందుకు సిద్ధంగా ఉన్నారని శ్రీధర్ తెలిపారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి యాస నరేష్,భానోత్ ఇశ్రా, పద్దం సుగుణ, వల్లమల్ల చందర్ రావు, మాలోత్ రాములు, పెరుమాళ్ళ వెంకటేశ్వర్లు, తాటి పద్మ, ధరవత్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలి

-ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు



ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్)-ఆళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రామ నరసయ్య అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికలు సమావేశానికి ముఖ్యఅతిథిగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హాజరై మాట్లాడారు. మండల నాయకుల కార్యకర్తల కృషివల్లే పినపాక నియోజకవర్గంలో రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగిరిందని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం కావాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో పడిగ సమ్మయ్య, కో ప్రచార కమిటీ అధ్యక్షుడు వాసం శ్రీకాంత్, యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వాసం శ్రీనాథ్, మాజీ ఎంపీపీ పెండకట్ల పాపారావు, సీనియర్ నాయకులు అతహర్, సుతారి కృష్ణ, కాంతు,పాయం సత్యనారాయణ, మండల పార్టీ నాయకురాలు పర్వీన్, కెక్కెర్ల సునీత కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే మెచ్చా, బిఆర్ఎస్ నాయకుడు కాసాని





అశ్వారావుపేట ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) -అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ నాయకుడు కాసాని చంద్రమోహన్ దసరా పండుగ సందర్భంగా అశ్వారావుపేటమండల ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మంచికి, అన్యాయంపై న్యాయానికి సంకేతమని, ఈ శుభపర్వదినం ప్రతి ఇంటిలో ఆనందం, సంతోషం నింపాలని ఆకాంక్షించారు.రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని, ప్రజల ఐక్యతే ఊరుని, మండలాన్ని, జిల్లాను మరింత పటిష్టమైన అభివృద్ధి దారిలో నడిపిస్తుందని పేర్కొన్నారు. పేదల సంక్షేమం, యువత భవిష్యత్తు, రైతుల సిరిసంపద కోసం ప్రభుత్వ విధానాలు ఉపయోగపడాలని, ప్రజలు కూడా వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పండుగ సందర్భంగా అశ్వారావుపేట పట్టణంలో పలు ప్రాంతాలు రంగురంగుల లైట్స్, పూలతో అలంకరించబడ్డాయి. దేవాలయాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నారు. వివిధ కాలనీల్లో, గ్రామాల్లో పండుగ సందడి కనిపిస్తోంది. చిన్నారులు పూలతో ఆటలు ఆడుతూ, మహిళలు బతుకమ్మ సద్దులు సిద్ధం చేస్తూ దసరా వాతావరణాన్ని మరింత శోభాయమానం చేస్తున్నారు. పండుగలు సమైక్యతకు ప్రతీకలుగా నిలుస్తున్నాయని, ఇలాంటి రోజుల్లో ప్రజలతో కలిసి నేతలు పంచుకోవడం హర్షణీయమని వారు అభిప్రాయపడ్డారు.

# పెద్దమ్మ తల్లికి ఉయ్యాల బహుకరించిన బంద్రుగొండ నివాసి రవి

-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల ద్వారా పాలకమండలికి బహుకరణ



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలం పరిధిలోని కేశవాపురం జగన్నాధపురం గ్రామంలోని కనకదుర్గ దేవాలయం పెద్దమ్మ గుడికి బంద్రుగొండ గ్రామానికి చెందిన అనుగోజు రవి, సతీమణి కళావతి దంపతులు సుమారు రూ 60 వేల విలువగల ఉయ్యాలను బహూకరించారు. బుధవారం దేవాలయం ఆవరణలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ద్వారా ఈ ఉయ్యాలను దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు ,పాలక మండలి సభ్యులకు అప్పగించారు.పెద్దమ్మ తల్లి దేవాలయానికి ఉయ్యాలను బహుకరించిన రవిని శాలువా కప్పి సత్కరించిన కొత్వాల ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, పాలకమండలి సభ్యులు,మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న,ఆర్టిఏ డైరెక్టర్ బాదర్ల జోషి, గ్రామస్తులు కొండం పుల్లయ్య, బండపెల్లి వెంకటనారాయణ,గంధం నరసింహారావు, దంతోజు కామాచారి,బాదర్ల నాగేశ్వరరావు, బానోతు బాలాజీ,పరిపూర్ణాచారి, శ్రావణి, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

# దళితులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

-ఎమ్మార్పీఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రాంబాబు,రాము



ఆళ్లపల్లి, సూర్య (మేజర్ న్యూస్)- దళితులకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించలేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కండె రాంబాబు, ఉపాధ్యక్షులు దొడ్డి రాము డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులకు రిజర్వేషన్ కల్పించకపోవడం సర్పంచ్, ఎంపీటీసీ వార్డ్ మెంబర్లకు స్థానాలలో రిజర్వేషన్ కల్పించక పోవడంపై ప్రభుత్వం చిత్తశుద్ధిగా ఉందని దళితులను అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యదర్శి శివ, కోశాధికారి ఇందు కుమార్, సమ్మయ్య, నరేష్, వెంకన్న, ముసలయ్య,శ్రీను,శ్రీకాంత్, కోటేష్,నరేందర్,సాయిరాం, సిద్దు, ప్రశాంత్, సాగర్, సమ్మయ్య, సందీప్, నవీన్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజలను గోస పెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

- దసరా పండుగకి కూడా బతుకమ్మ చీరలు ఇవ్వరా.?
-ముస్లిం సోదరులకు రెండు రంజాన్ పండుగలకు రంజాన్ తోఫా ఎటు పోయింది.
-క్రైస్తవ సోదరులకు రెండు క్రిస్టమస్ పండుగలకు క్రిస్టమస్ కిట్లు ఎటుపోయాయి.
-పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్



పాల్వంచ,సూర్య (మేయర్ న్యూస్)- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నది. అధికారంలోకి రావడానికి 6 గ్యారంటీలు 420 హామీల పేరుతో మాయ మాటలు చెప్పి, అధికారంలోకి వస్తే రాగానే హామీలన్నీ నెరవేరుస్తామని తీరా అధికారంలోకి వచ్చాక 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని 22 నెలలు గడిచిన ఇంతవరకు ఒక హామీ కూడా అమలు చేయట్లేదని పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ ఉపాధ్యక్షులు కాంపెల్లి కనకేష్ పటేల్ ఒక ప్రకటనలో విమర్శించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల కోసం దసరా పండుగకు బతుకమ్మ చీరలు, ముస్లిం సోదర, సోదరీమణుల కోసం రంజాన్ పండుగకు రంజాన్ తోఫా, క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు పంపిణీ చేసి పేద ప్రజల సంతోషంలో పాలుపంచుకున్నారని, కానీ 22 నెలల క్రితం అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి రెండు దసరా పండుగలు, రెండు క్రిస్టమస్ పండుగలు, రెండు రంజాన్ పండుగలు వచ్చాయి కానీ ఏ పండుగకు కూడా పేద ప్రజల కోసం రేవంత్ సర్కారు ఏమి చేయడం లేదని దసరా పండుగకు బతుకమ్మ చీరలు, క్రిస్టమస్ పండుగకు క్రిస్టమస్ కిట్లు, రంజాన్ పండుగకు రంజాన్ తోఫాలు అందించడం ఆపేసి పేద ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, ఈ దసరా పండుగకు పాల్వంచ మున్సిపాలిటీకి 1026 డ్వాక్రా గ్రూపులకు గాను 10131, పాల్వంచ మండలానికి 853 డ్వాక్రా గ్రూపులకు గాను 8495 బతుకమ్మ చీరలు వచ్చి పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలో ఉన్నాయని, ఈ బతుకమ్మ చీరలను డ్వాక్రా గ్రూపు సంఘాల్లో ఉన్నటువంటి మహిళలకు మాత్రమే పంపించారని పాల్వంచ పట్టణ, మండలంలో ఉన్నటువంటి డ్వాక్రా గ్రూపులలో సభ్యులుగా లేనటువంటి పేద మహిళలకు ఎవరికి బతుకమ్మ చీరలు ప్రభుత్వం నుండి రాలేదని, వచ్చిన ఈ బతుకమ్మ చీరలను కూడా ఈరోజు వరకు ఎవరికీ పంపిణీ చేయకుండా పాల్వంచ మున్సిపల్ డివిజన్ కార్యాలయంలోనే ఉంచారని, గత సంవత్సరం దసరా పండుగకు కూడా ఇలాగే చేశారని, రేపు దసరా పండగ వస్తున్న ఈరోజు వరకు ఈ చీరలు పంపిణీ పోవడానికి కారణం ఏంటని దసరా పండుగ అయిపోయిన తర్వాత ఈ చీరలను ఏం చేస్తారో చెప్పాలని ఈ ప్రభుత్వాన్ని బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రశ్నిస్తున్నామని తక్షణమే పాల్వంచలో ఉన్నటువంటి బతుకమ్మ చీరలను మహిళలకు అందజేయాలని డిమాండ్ చేస్తున్నామన, అలాగే డిసెంబర్ నెలలో రాబోయే క్రిస్టమస్ పండుగకు క్రైస్తవ సోదర, సోదరీమణులకు క్రిస్టమస్ కిట్లు అందజేయాలని ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కాంపెల్లి కనకేష్ పటేల్ డిమాండ్ చేస్తున్నామని తెలిపారు.

## ప్రతి కుటుంబం సుఖ సంతోషాలతో ఉండాలి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

-అశ్వరావుపేట మండల ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే



అశ్వరావుపేటటౌన్, సూర్య (మేజర్ న్యూస్)- విజయదశమి పర్వదినం సందర్భంగా అశ్వారావుపేట ప్రజలకు ఎమ్మెల్యే జారే ఆదినారాయణ దసరాశుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆయన, "దసరా పండుగ చెడిపై మంచి గెలుపుకు సంకేతం. ఈ పర్వదినం ప్రజలకు ఆత్మవిశ్వాసం, స్ఫూర్తి నింపుతుంది" అన్నారు. ప్రాంత ప్రజల అభ్యున్నతి కోసం ప్రభుత్వం తీసుకొస్తున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి కుటుంబానికి చేరవేయడమే ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పండుగల ద్వారా సామాజిక ఐక్యత, సోదరభావం పెరిగి ప్రజా జీవనంలో ఆనందం, సౌభ్రాతృత్వం నిండాలని ఆకాంక్షించారు. ఎల్లప్పుడూ ప్రజలతో పాటు ఉంటూ వారి సమస్యల పరిష్కారంలో ముందుండి కృషి చేస్తున్నామని జారే ఆదినారాయణ హామీ ఇచ్చారు. దసరా పండుగ ఈ ప్రాంతానికి సుభిక్షం, అభివృద్ధి తీసుకురావాలని ఆయన ప్రార్థించారు.

## స్థానిక ఎన్నికలే లక్ష్యంగా సిపిఐ కౌన్సిల్ సమావేశం

-8 పంచాయతీలు, 4 ఎంపీటీసీ స్థానాలలో పోటీకి సిద్ధం
-పట్టణంలో వీలైనన్ని కౌన్సిలర్ స్థానాలలో పోటీ
-సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం




అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-అశ్వరావుపేట మండలంలో స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో సిపిఐ పార్టీ ఎన్నికలలో తమ కార్యాచరణను, వ్యూహాన్ని రూపొందించుకొనుటకు ఈరోజు సయ్యద్ మియాజాని భవన్ ( సిపిఐ పార్టీ ఆఫీస్) లో మండల కార్యదర్శి వగ్గెల అర్జునరావు అధ్యక్షతన సిపిఐ మండల,పట్టణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సిపిఐ అశ్వరావుపేట నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ సలీం మాట్లాడుతూలిస్థానిక ఎన్నికలలో సిపిఐ పార్టీ తన మార్కును చూపించాలని, ఇప్పటినుండే కార్యకర్తలు నాయకులు సమాయత్తమై పనిచేసి వీలైనన్ని సర్పంచ్, ఎంపీటీసీ స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించే విధంగా కృషి చేయాలని అన్నారు. అదేవిధంగా మున్సిపాలిటీ ఎన్నికలకు కూడా ఎంతో సమయం లేదని పట్టణంలో ఉన్న సిపిఐ నాయకులు కార్యకర్తలు ఇప్పటినుండే కష్టపడి పనిచేసి ఎన్నికలలో వీలైనన్ని స్థానాలలో సిపిఐ పార్టీ నీ గెలిపించే విధంగా కృషి చేయాలని ఆయన అన్నారు. మనం ప్రజల కోసం చేసిన ఉద్యమాలు, పోరాటాలే మనకు విజయం చేకూర్చి పెడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు గన్నిన రామకృష్ణ, అశ్వరావుపేట మండల కార్యదర్శి వగ్గెల అర్జున్ రావు, సిపిఐ అశ్వరావుపేట పట్టణ కార్యదర్శి నూకవరపు విజయ్ కాంత్, సిపిఐ అశ్వరావుపేట మండల, పట్టణ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## దుర్గామాత పూజలో పాల్గొన్న కూసన వీరభద్రం



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)- సింగరేణి పరిధిలోని పీవీకే ఫైవ్ గని లో ఏర్పాటుచేసిన దసరా శరన్నవరాత్రులు వేడుకలలో భాగంగా పదోవ రోజు అమ్మవారిని శ్రీ మహిషాసురమర్ధిని దేవి అలంకరణతో అమ్మవారిని నేత్రపర్వంగా అలంకరించారు . దీనిలో భాగంగా బాబు క్యాంప్ మాజీ ఎంపీటీసీ, టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం కుటుంబ సభ్యులతో అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు . ఈ సందర్భంగా కూసన వీరభద్రం మాట్లాడుతూ అమ్మదయతో కార్మికులందరూ సుఖసంతోషాలతో కుటుంబ సమేతంగా ఆరోగ్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షిస్తూ కరుణించమ్మా కనకదుర్గమ్మ అని వేడుకున్నారు. అనంతరం నైవేద్యంగా చక్రపొంగలి, పులిహోర , గారెలు , వడపప్పు నైవేద్యంగా సమర్పిస్తూ తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు . ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు , భక్తులు పాల్గొన్నారు.

## జెడ్పీటీసి, ఎంపీటీసీ, సర్పంచ్ ఎన్నికల్లో మంచి అభ్యర్థులను ఎన్నుకోవాలి

-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని సూరారం, పాండురంగాపురం గ్రామాలలోఎంపీటీసీల పరిధి ముఖ్య కార్యకర్తల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ముత్యాల విశ్వనాథం మాట్లాడుతూ పాల్వంచ మండలంలో గ్రామాల అభివృద్ధికి సర్పంచులు, ఎంపీటీసీలు కీలకమని, కాబట్టి ఎన్నికలలో మంచి అభ్యర్థులను ఎన్నుకుని గ్రామాలను అన్ని విధాల అభివృద్ధి చేసుకోవాలని. అందుకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు చురుగ్గా పనిచేస్తూ అభ్యర్థుల ఎన్నిక విషయంలో మంచి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు జిల్లా నాయకులు: గుండాల నాగరాజు, మన్నెం వెంకన్న, ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వైఎస్ గిరి. మండల నాయకులు: కోటి తిరుపతయ్య, ఆడెపు పెద్ద వెంకటరామయ్య, జక్కుల లింగేశ్వర్, భూక్య రమేష్, ముంతా బుచ్చయ్య, లింగంపల్లి నాగేశ్వరరావు, ఇరుకులపాటి సుధాకర్,డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల్లోనే గర్భిణీలకు ఆకుకూరలు, కూరగాయలు అందించాలి

-జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)- అంగన్వాడి సెంటర్లోనే సేంద్రియ ఎరువుల ద్వారా పండించిన ఆకుకూరలు, కూరగాయలను గర్భిణి స్త్రీలు, పిల్లలకు పోషకాహారం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. బుధవారం తోగ్గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని తోగ్గూడెం తండా అంగన్వాడి సెంటర్ లో సాక్ష్యం అంగన్వాడి లో భాగంగా పోషణ్ వాటిక ద్వారా చేపడుతున్న పనులను పరిశీలించడం జరిగింది. గర్భిణీ స్త్రీలు, పిల్లల లను దృష్టిలో ఉంచుకొని ఆకుకూరలు ఎక్కువగా వేయాలని, పందిళ్ళ ద్వారా తక్కువ స్థలంలో ఎక్కువ కూరగాయలు వచ్చే అవకాశం ఉంది కాబట్టి పందిళ్లు ఏర్పాటు చేయాలని, పశు వుల ఎరువు ఉపయోగించాలని సూచించారు. అనంతరం గర్భిణీ స్త్రీలు, బాలింత తల్లులతో మాట్లాడుతూ ఆరోగ్యలక్ష్మి భోజనం రోజు అంగన్వాడి సెంటర్ కు వచ్చి చేస్తున్నారా, బాలామృతం పిల్లలకు ఎలా పెడుతున్నారు, పిల్లలు ఇష్టంగా తింటున్నారా అని పూర్తి వివరాలు తెలుసుకోవడం జరిగింది. వారు అంగన్వాడి సెంటర్ కు వచ్చి ప్రతిరోజు భోజనం చేస్తున్నట్లు వివరించారు పిల్లలు కూడా బాలామృతం ఇష్టంగా తింటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర రెడ్డి , సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న, ఎంపీఓ చెన్నకేశవులు, ఏపీవో పోరండ్ల రంగా, కార్యదర్శి రవి , సూపర్వైజర్ అశోక, ఏఈఓ సత్యం, ఈసీ పుల్లయ్య, క్షేత్ర సాంకేతిక సహాయకులు, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# లారీ యూనియన్ డ్రైవర్లకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)– టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఓపెన్ కాస్ట్ నుండి వివిధ ప్రాంతాలకు బొగ్గు రవాణా చేస్తున్న లారీ డ్రైవర్లకు ,కార్మికులకు దసరా పండగ సందర్భంగా టిప్పర్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యం లో ఖాకీ దుస్తులను ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం .కనకయ్య బుధవారం పంపిణీ చేశారు. మండలంలోని చుక్కలబోడు గ్రామ సమీపంలో ఏర్పాటుచేసిన అసోసియేషన్ కార్యాలయంనకు సంబంధించి, లారీల యార్డు వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం మాట్లాడారు.లారీ డ్రైవర్లు లోడింగుకు వెళ్ళే సమయంలో, ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.మితి మీరిన వేగంతో వెళితే ప్రమాదాలు జరుగుతాయి అని తెలిపారు.సీసీ కెమెరాలు ఏర్పాటు వలన, యార్డులో ఎటువంటి చోరీలకు అవకాశం ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ గౌరవవధ్యక్షులు కోరం సురేందర్ , అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు నెలవెల్లి నరసింహ రావు,వెంకట్ , తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం

**–కాంట్రాక్ట్ కార్మికులకు బోనస్ చెల్లించని యాజమాన్యం.**
**– పి సతీష్**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల పట్ల యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని టియూసిఐ పిఎస్ సి డబ్ల్యు యూ రీజియన్ కార్యదర్శిపి సతీష్ ఒక ప్రకటనలో విమర్శించారు. సింగరేణిలో ఇటీవల కాలంలో ప్రకటించిన లాభాల బోనస్ రూ 5500 ఇస్తున్నట్టు ప్రకటించిన సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం నేడు దసరా పండుగ ఉన్నప్పటికీ ఇప్పటివరకు వారి ఖాతాలో జమ చేయని యాజమాన్యం కాంట్రాక్టు కార్మికుల పట్ల మొండిగా వ్యవహరిస్తున్న సింగరేణి యాజమాన్యం తక్షణమే కాంట్రాక్ట్ కార్మికుల ఖాతాలో ఇన్సెంటివ్ చెల్లించాలని డిమాండ్ చేశారు. పర్మనెంట్ కార్మికులకు చెల్లించి కాంట్రాక్ట్ కార్మికులకు చెల్లించకుండా కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి యాజమాన్యం ప్రకటించిన తక్కువ ఇన్సెంటివ్ అయినప్పటికీ అది చెల్లింపులో కూడా కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ కార్మికులను చులకనగా చూస్తున్నా యాజమాన్యం తక్షణమే వారికి ఇచ్చే బోనస్ను వారి ఖాతాలో చెల్లించాలని డిమాండ్ చేస్తున్నామని లేని పక్షంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# ఎంబీబీఎస్ సీట్ సాధించిన మేఘన

ములకలపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన సుంకర మేఘన ఎంబీబీఎస్ సీట్ సాధించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తంచేశారు.వైద్య విద్యలో ప్రవేశం కొరకు జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్ష(నీట్)లో 211859 ర్యాంక్ సాధించి వికారాబాద్ లోని మహావీర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ వైద్యకళాశాలలో ఎంబీబీఎస్ సీట్ సాధించింది.మేఘన తండ్రి సుంకర ప్రసాద్ తిమ్మంపేట పంచాయతీ గుమాస్తాగా పనిచేస్తున్నారు. చిన్నతనం నుండి చదువులో చురుకుగా ఉండే మేఘన డాక్టర్ అవబోతుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# సామాన్యులకు తక్కువ ధరలో వస్త్రాలు



**–న్యూ లుక్ షో రూమ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని**

చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–న్యూ లుక్ షో రూమ్ ద్వారా సామాన్యులకు తక్కువధరలో వస్త్రాలు అందించేందుకే ఏర్పాటు చేయడం జరిగిందని ఎమ్మెల్యే కూనంనేని సాంభశివరావు పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని విద్య నగర్ లో న్యూ లుక్ షో రూమ్ ను అయన ప్రారంభించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మధ్యతరగతి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల వస్త్రాలు విక్రయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ సమితి సభ్యులు, జిల్లా సిపిఐ కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా , నిర్వహకులు వాసాల గోపి కృష్ణ, కే నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు





అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– అశ్వరావుపేట కాంగ్రెస్ నాయకులు ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు జూపల్లి రమేష్, జూపల్లి ప్రమోద్, దండ బత్తుల నరేష్ , మిండ హరి బాబు అభినందనలు తెలిపారు. వారు మాట్లాడుతూ దసరా పండుగ చెడుపై మేలుకి సంకేతమని, ఈ సందర్భంగా ప్రజలందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ పండుగతో ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. సామరస్యంతో, ఐకమత్యంతో జరుపుకునే దసరా పండుగ ప్రజల జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని కోరారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని కోరుతూ ఈ పండుగ ప్రతి కుటుంబంలో ఐకమత్యం, ఆనందం నింపాలని ఆశాభావం వ్యక్తం చేశారు. దసరా శుభాకాంక్షలతో పాటు ప్రజల కష్టసుఖాల్లో తోడుగా ఉంటూ అభివృద్ధి పథంలో అశ్వరావుపేటను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు హామీ ఇచ్చారు.

# పార్టీ ప్రతినిధులకు రిజర్వేషన్ పత్రాలు అందజేత. ఎంపీడీవో

టేకులపల్లి, సూర్య ( మేజర్ న్యూస్)– టేకులపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీటీసీ, జడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణ కొరకు అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి, పార్టీ ప్రతినిధులకు రిజర్వేషన్ పత్రాలు అందజేసినట్లు బుధవారం ఎంపీడీవో. బి. మల్లేశ్వరి, సహాయ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. అనంతరం మాట్లాడారు. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ను ,టేకులపల్లి మండలములో ఖచ్చి తముగా సెప్టెంబర్ 29వ తేదీ నుండి , ఎన్నికల ప్రక్రియ, ముగియు వరకు అమలు ఉంటుందని,ఎంసిసి అమలు లో ఉన్నంత వరకు, ప్రభుత్వ కార్యాలయాల ప్రదేశములు, అదేవిధంగా ప్రైవేటు భవనాలు, స్కూల్ లలో ఎటువంటి రాజకీయ పార్టీలకు, సంబందించిన పోస్టర్లు, బ్యానర్లు ,జెండాలు ,హోర్డింగ్స్ ఉండకూడదని వివరించారు. ఎటువంటి మీటింగ్లు, సమావేశాలు ఏర్పాటు చేసుకోవాలన్న పోలీస్ వారి అనుమతి తప్పని సరి అని సహాయ జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు.రాజ య నాయకుల పై గాని ,పోటీ చేయు అభ్యర్థులపై గాని వ్యక్తిగతంగా, ఎటువంటి ఆరోపణలు, విమర్శలు చేసుకోకుండా ,టేకులపల్లి మండలములో ఎంపీటీసీ ,జడ్పిటిసి , గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో, జరగటానికి అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరిచాలని కోరారు.ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు పాల్గొన్నారు.



# సింగరేణి కొత్తగూడెం ఏరియా లో కోల్ ఇండియా కబడ్డీ పోటీలు

**– కృతజ్ఞతలు తెలిపిన ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**



కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– కోల్ ఇండియా కబడ్డీ పోటీలను సింగరేణి కొత్తగూడెం ఏరియా లో నిర్వహించడానికి పర్మిషన్ ఇచ్చినటువంటి సింగరేణి సంస్థ సి.ఎన్.ఎండి ఎన్. బలరాం నాయక్ ఐ.ఆర్.ఎస్, డైరెక్టర్(పా)గౌతమ్ పొట్రు, డైరెక్టర్ (ఆపరేషన్) సూర్యనారాయణ, డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు, డైరెక్టర్ (ఈ అండ్ ఎం) తిరుమలరావు, ఐఎన్టియుసి సెక్రెటరీ జనరల్ జనక్ ప్రసాద్, కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెంరాజు, ఇతర జీ.ఎం, లకు సహకరించిన ప్రతి ఒక్కరికి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలియజేసారు. కొత్తగూడెం ఏరియా ప్రారంభమైనప్పటినుండి ఇప్పటివరకు కూడా స్పోర్ట్స్ లో కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించలేదు కానీ ఇప్పుడు కోల్ ఇండియా లెవెల్ కబడ్డీ పోటీలను నిర్వహించుటకు పర్మిషన్ ఇచ్చిన సింగరేణి యాజమాన్యానికి కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి యూనియన్ ద్వారా, క్రీడాకారులందరూ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కొత్తగూడెం ఏరియాలో ఉత్పత్తి ఉత్పాదకథలోనే కాకుండా స్పోర్ట్స్ లో కూడా సింగరేణి సంస్థను ప్రథమ స్థానంలో ఉండేలా చూడాలని కొత్తగూడెం ఏరియా ఉద్యోగులకు ఎప్పటినుంచో ఉన్న కళ ఈ కలను నెరవేరేలా కోలిండియా కబడ్డీ పోటీలు మన కొత్తగూడెం ఏరియాకు రావడం వల్ల రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్(పాల లచ్చమ్మ) గ్రౌండ్ మహర్దశ పట్టే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా వాకింగ్ ట్రాక్, మరియు రన్నింగ్ ట్రాక్ అలాగే వెహికిల్స్ పార్కింగ్ చేయడానికి స్థలం కేటాయిస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తూ, కొత్తగూడెం ఏరియా క్రీడాకారులకు శుభ పరిణామం అని క్రీడాకారులందరూ సంతోషం వ్యక్తం చేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో కోల్ ఇండియా కబడ్డీ పోటీలలో విజయం సాధించి,కోల్ ఇండియా కబడ్డీ పోటీలు నిర్వహించే అవకాశం కొత్తగూడెం ఏరియాకు రావడం అదృష్టంగా భావిస్తూ సింగరేణి సంస్థకు మంచి పేరు తీసుకొస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు.

# రక్త దానం చేయండి ప్రాణ దాతలుగా నిలవండి

**ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ అధ్యక్షులు అస్మద్**




కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)– అన్ని దానాల్లోకల్లా రక్తదానం మహత్తర పుణ్యకార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని ఫ్రెండ్స్ సేవా ఆర్గనైజేషన్ అధ్యక్షులు అస్మద్ అన్నారు. జాతీయ వాలంటరీ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రక్తదాన శిబరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రక్తదానం యొక్క ప్రాముఖ్యత ప్రాణాలను కోల్పోయిన వేలాది మంది జీవితాలను కాపాడడమే కాదు, అనేక వ్యాధుల బారిన పడిన మరెంతో మంది ప్రాణాలను కాపాడటానికి అనేక వ్యాధులతో పోరాడటానికి వారికి సహాయం చేస్తుందన్నారు. ప్రజలు తమ రక్తాన్ని దానం చేసినప్పుడు, వారు అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందారని, రక్తదానం చేసే చాలా మంది వ్యక్తులు వారి వ్యాధుల నుండి త్వరగా కోలుకోవడమే కాక ఎక్కువ కాలం జీవించగలుగుతారన్నారు. ఇది బరువు తగ్గడానికి, ఆరోగ్యకరమైన కాలేయం, ఐరన్ స్థాయిని నిర్వహించడానికి, గుండెపోటు, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. అన్నీ దానాల్లో కల్లా రక్తదానం మహత్తర పుణ్య కార్యం అని, రక్తదానం ప్రాణదానంతో సమానం అని అన్నారు. యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం స్ఫూర్తిదాయకమన్న ఆయన దాతలు ఇచ్చిన రక్తం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్య సేవల కోసం వచ్చే పేద వర్గాల ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని తెలిపారు.

## జిల్లా ప్రజలకు,పోలీస్ అధికారులు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు

**–ఎస్పీ రోహిత్ రాజు**

కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)– విజయదశమి పర్వదినం సందర్భంగా జిల్లా ప్రజలు,పోలీసు అధికారులు మరియు సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ప్రజలందరూ దసరా పండుగను కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా గడపాలని కోరారు.ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులతో ప్రతి పనిలో విజయం సాధిస్తూ మందుకెళ్లాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలియజేసారు.




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**–పాల్గొన్న ఎమ్మెల్యే జారె**

అశ్వారావుపేట టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–అశ్వారావుపేట మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ రక్తదాన దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ముఖ్య అతిథిగా హాజరై రక్తదానంలో పాల్గొన్న వారిని అభినందించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రక్తదానం చాలా విలువైనదన్నారు. మనం ఇచ్చే ఒక్క యూనిట్ రక్తం ఒక ప్రాణాన్ని కాపాడుతుందని ప్రతి ఆరోగ్యవంతుడూ సమయానికి రక్తదానం చేస్తే ఎన్నో ప్రాణాలు రక్షించబడతాయన్నారు. అదేవిధంగా లయన్స్ క్లబ్‌లో గతంలో విశిష్ట సేవలు అందించిన పెద్దలను ఘనంగా సన్మానించారు. పిల్లల కోసం లయన్స్ క్లబ్ ఏర్పాటు చేసిన చిల్డ్రన్స్ పార్కు ఎమ్మెల్యే ప్రారంభించి చిన్నారులు ఆనందంగా ఆడుకునే వాతావరణం కల్పించినందుకు లయన్స్ క్లబ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ సుంకపల్లి వీరభద్ర రావు, మండల అధ్యక్షులు తుమ్మా రాంబాబు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర. లయన్స్ సభ్యులు. స్థానిక నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల పూజ కార్యక్రమాలలో పాల్గొన్న ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ రజాక్





కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వి.కె.ఓ.సీ.పీ గుడిని కొత్తగూడెం ఏరియా ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ బుధవారం సందర్శించి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం రుద్రంపూర్ ఆటో యూనియన్ అలాగే, గౌతమ్ పూర్ 8 ఇంక్లైన్ కాలనీ, రామవరం 7 నెం బజార్‌లో రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ శ్రీ దేవి నవరాత్రుల పూజ కార్యక్రమాలకు కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎండి.రజాక్ పాల్గొన్నారు. కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన మహాఅన్నదాన కార్యక్రమంలో అలాగే పూజా కార్యక్రమాలలో పాల్గొని, వారు మాట్లాడారు. విజయదశమి కార్మికులందరికి విజయాలు ఇవ్వాలని అమ్మవారిని కోరుకుంటూ అందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ప్రతి ఒక్కరికి మంచి జరగాలని కుల మతాలకు అతీతంగా జరుపుకునే ఈ పండగ మంచి వాతావరణంలో ప్రతి ఒక్కరూ అమ్మవారి ఆశీస్సులు పొందాలని, ఈ పండుగ ముఖ్య ఉద్దేశం చెడుపై మంచి ఎప్పటికీ విజయం సాధిస్తుందని ప్రతి ఒక్కరి నమ్మకమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఎన్.టీ.యు.సి. యూనియన్ నాయకులు కాలనీవాసులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## దుర్గమ్మ తల్లి దయతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**–వనమా రాఘవ**

**–అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన వనమా రాఘవ**

చుంచుపల్లి, సూర్య (మేజర్ న్యూస్) – మండలంలోని నంద తండ గ్రామపంచాయతీ పరిధిలో గల హౌసింగ్ బోర్డు బంజారాహిల్స్ కాలనీలో దుర్గామాత నవరాత్రుల మండపాన్ని సందర్శించి, పూజలో పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా రాఘవ మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి దయతో కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దామోదర్ యాదవ్, సీనియర్ నాయకులు, కాంట్రాక్టర్ కోటేశ్వరరావు, చుంచుపల్లి మండల యూత్ అధ్యక్షులు కన్ని, బిఆర్ఎస్వి పాల్వంచ పట్టణ అధ్యక్షుడు దుర్గాప్రసాద్, మాజీ సర్పంచ్ సుజాత, భీముడు, బొమ్మిడి రమాకాంత్, అశోక్, అమరేందర్, శ్రీనివాస్ యాదవ్ మరియు కమిటీ సభ్యులు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయదశమి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు..

దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) – విజయదశమి సందర్భంగా మాజీ జెడ్పిటిసి, ఖమ్మం ఉమ్మడి జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు పైడి వెంకటేశ్వరరావు మండల ప్రజలకు గురువారం విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖ సంతోషాలతో, కుటుంబ సభ్యులతో ఆనందంగా పండుగ జరుపుకోవాలని అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలపై ఉండాలని ఇటువంటి అవాంతరాలు జరగకుండా ప్రజలు నిత్యం సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆయన అమ్మవారిని ప్రార్థించారు.

# స్కూటీ ని ఢీ కొట్టిన బస్సు - ఆటోని ఢీ కొట్టిన కారు

## ఇద్దరికీ తీవ్ర గాయాలు ఒకరికి స్వల్ప గాయాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో వేరువేరు ప్రదేశాల జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామం శివారులో జాతీయ రహదారిపై బుధవారం ఉదయం ఆర్టీసీ బస్సు స్కూటీని ఢీకొట్టడంతో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వ్యక్తి లంక సాగర్ పిహెచ్సిలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న నాగరాజు గా గుర్తించారు. వికలాంగుడైన నాగరాజు సత్తుపల్లి కొత్త మూడు చక్రాల స్కూటీని కొని పూజ చేయించుకొని లంక సాగర్ డ్యూటీ కి వస్తుండగా ఖమ్మం డిపోకు చెందిన డీలక్స్ బస్సు ఢీ కొట్టడంతో ప్రమాదం సంభవించింది. సమాచారం అందుకున్న 108 సిబ్బంది చేరుకొని ప్రాథమిక చికిత్స చేసి సత్తుపల్లి ఆసుపత్రికి తరలించారు. బుధవారం సాయంత్రం రామచంద్రరావు బంజర వద్ద ఆటోని కారు ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ రామచంద్రపురం గ్రామానికి చెందిన కోలంగి వెంకటేశ్వర్లు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. వియ్యం బంజర గ్రామం నుండి సత్తుపల్లి వైపు వెళుతున్న ఆటోని ఖమ్మం వైపు వెళుతున్న కారు ఎదురుగా ఢీకొట్టడంతో ప్రమాదం సంభవించింది. ఆటోని కారు ఢీకొట్టడంతో ఆటో మరో బైక్ ని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో సూరి బంజర గ్రామానికి చెందిన బైక్స్ కి స్వల్ప గాయాలు అయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాద ఘటనలో కారు ముందు భాగం ధ్వంసం అవగా ఆటో పూర్తిగా ధ్వంసం అయ్యింది.

# రూ 50 వేలకు మాత్రమే అనుమతి

## సి ఐ.. పాటి నాగబాబు




**మణుగూరు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి రూ 50 వేల నగదును మాత్రమే తమ వెంట తీసుకుని వెళ్లాలని అంతకు మించి నగదు ను తీసుకెళ్లేవారు నగదుకు సంభందించిన ధృవీకరణ పత్రాలను చూపించాలని మణుగూరు సి ఐ పాటి నాగబాబు తెలిపారు.లేనిచో అటువంటి డబ్బును సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు.పెళ్లిళ్ల సీజన్ కావడంతో ఎక్కువ మొత్తంలో నగదును తీసుకుని వెళ్లేవారు సరైన పత్రాలను తమ వెంట తీసుకుని రావాలని కోరారు.స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున నిబంధనలు పాటించాలని సూచించారు.

# ఓటు వజ్రాయుధం.. అమ్మకానికి కాదు..




**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** "ఓటు వజ్రాయుధం అమ్మకానికి కాదు" ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధం, ఇది ప్రజల భవితవ్యాన్ని నిర్ధారిస్తుంది కాబట్టి, దాన్ని డబ్బు లేదా ఇతర ప్ర లో బ, ా ల క ు అమ్మకూడదు. ఓటు రాజ్యాంగం మనకిచ్చిన ప్రా ధ ా ౕ వి ు క హక్కు.ఇందులో ప్రజలు అందరూ సమానంగా, స్వేచ్ఛగా తమ నాయకుడిని ఎన్నుకునే అవకాశాన్ని పొందుతారు. ఓటు వేయడం ద్వారా మంచి నాయకులను ఎన్నుకోవచ్చుబీ అవినీతి, అధర్మ పాలన ఏర్పాటు కావకుండా కాపాడవచ్చు. డబ్బు, ఇతర లాభాలకు ఓటు అమ్మడం ప్రజాస్వామ్య పునాది దెబ్బతీసే చర్య.ఓటుద్వారా నూతన సమాజ నిర్మాణం సాధ్యమవుతుంది. బాధ్యతగా ఓటు వినియోగించాలి.ఓటు అమ్మితే, ప్రజలు తమ ప్రశ్నించే హక్కు కోల్పోతారుబీ మంచి పాలనదూరమవుతుంది.

**ముగింపు**

ఓటు విక్రయించడం అక్రమం దీనివల్ల ప్రజాస్వామ్యం బలహీనపడుతుంది.ప్రతి పౌరుడూ తమ ఓటు ను స్వేచ్ఛగా, లొబాలకు లోనుకాకుండా వినియోగించాలి

# స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు కోసం దేశవ్యాప్త రైతు ఉద్యమం

## ఎన్నికల విధులు నుంచి వ్యవసాయ శాఖ అధికారులను మినహించాలి

## తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

## పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు



**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్ :-** డాక్టర్ స్వామినాథన్ నేతృత్వంలో జాతీయ వ్యవసాయ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేయాలని దేశవ్యాప్తంగా సమితి కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో రైతు ఉద్యమం కొనసాగుతుందని రైతులు భాగస్వామ్యం కావాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వైరా పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు అన్నారు. బుధవారం వైరా మున్సిపాలిటీ పరిధిలో గండగలపాడు లో రైతు సంఘం గ్రామ కమిటీ ఆధ్వర్యంలో హరిత విప్లవ పితామహుడు డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ శత జయంతి సందర్భంగా స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు ుఅమలు అంశం పై సదస్సు నిర్వహించారు. డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తుల్లో గణనీయమైన దిగుబడులు సాధించిన రైతులకు సరైన ధరలు లభించక ఆర్థికం గా నష్టపోయే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు అని స్వామినాథన్ కమిషన్ సమగ్ర ఉత్పత్తి ఖర్చుకి అదనంగా 50% కలిపి మద్దతు ధరలు నిర్ణయం చేయాలని సూచించిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని అన్నారు . చట్టబద్ధమైన గిట్టుబాటు ధరలు కోసం దేశవ్యాప్తంగా సంయుక్త కిసాన్ మోర్చ నాయకత్వం లో రైతులు ఉద్యమం కొనసాగుతోంది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో రైతులు యూరియా అందక అవస్థలు పడుతున్నారు అని వ్యవసాయ శాఖ అధికారులు స్థానిక ఎన్నికల్లో విధులు నిర్వహణ కోసం భాధ్యత లలో కి వెళ్ళితే రైతులకు మరని సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని అన్నారు యూరియా సరఫరా పెంచాలి అని డిమాండ్ చేశారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా లో ఇరవై వేల ఎకరాల్లో పెసర పంట సాగు చేసి అకల వర్షాలకు నష్టపోయిన రైతులకు పరిహారం అందలేదని, అరకోరగా వచ్చిన పెసలు మార్క్ ఫెడ్ కొనుగోలు చేయకపోవడంతో రైతులు కు క్వింటాళ్ల కు నాలుగు వేల రూపాయలు ధర కూడా రావడం లేదు అన్నారు. మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం గ్రామ అధ్యక్ష కార్యదర్శులు చిత్తారు మురళి,కామినేని రవి, వాసిరెడ్డి విద్యా సాగర్, ఇమ్మడి వీరభద్రం,ఇమ్మడి సుధీర్, గుంటిపల్లి కామలేశ్వరరావు, పల్లె బోయిన కృష్ణ,మచ్చా మణి, కొంగర సుధాకర్, వెంపటి రాజా, మల్లేల మహేష్, యనమద్ది రామకృష్ణ, మచ్చా కృష్ణమూర్తి,గోరింట్ల శ్రీధర్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు

# షటిల్ పోటీ విజేతలకు బహుమతి ప్రధానోత్సవం

## క్రీడలను ప్రోత్సహిస్తాం డాక్టర్ కాపా మురళీకృష్ణ



**సూర్య మేజర్ న్యూస్ వైరా టౌన్ :** వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేటివిజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయదశమి పురస్కరించుకొని షటిల్ టోర్నమెంట్ పోటీలను చిన్నారులకు నిర్వహించారు వైరా లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన బహుమతి ప్రధానోత్స కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని నేటి ఓటమి రేపటి గెలుపుకు బాటని అన్నారు. చాలా అద్భుతంగా ఆట ఆడారని పిల్లలకు మంచి భవిష్యత్తు ఉందని ఈ షటిల్ పోటీలు ద్వారా వ్యక్తమైందని ఆయన అన్నారు ఇప్పటికే కొంతమంది చిన్నారులు రాష్ట్రస్థాయిలో షటిల్ పోటీల్లో సెలెక్ట్ అయి ఉన్నారని తెలిపారు మంగళవారం నిర్వహించిన షటిల్ పోటీల్లో మధిర కల్లూరు వైరాకు చెందిన చిన్నారులు షటిల్ పోటీలు విజేతలుగా నిలిచారు షటిల్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులను కాపా మురళీకృష్ణ అభినందించారు. అనంతరం గెలుపొందిని విజేతలకు మెడల్స్ ను షీల్డ్ లను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యాం బాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు సెక్రెటరీ గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు షటిల్ పోటీలు నిర్వహించిన కోచ్ షేక్ అంజద్ కోచులు తదితరులు పాల్గొన్నారు

# స్థానిక ఎన్నికల సమరానికి సిపిఎం పార్టీ సిద్ధం

## జిల్లా కార్యదర్శి వర్గం సభ్యురాలు మాచర్ల భారతి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని, ప్రజాక్షేత్రంలో కెళ్ళి పని చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు మాచర్ల భారతి పార్టీ కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. బుధవారం సత్తుపల్లి డివిజన్ కమిటీ సమావేశం కొలికపోగు సర్వేశ్వర రావు అధ్యక్షతన పెనుబల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కార్యదర్శి వర్గం సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ.. స్థానిక ఎన్నికల్లో ప్రజలు వారికి దగ్గరగా ఉండి పని చేసిన వారిని గుర్తించి ఓట్లు వేస్తారని, అందుకే కార్యకర్తలు నాయకులు ప్రజాక్షేత్రంలో కెళ్ళి పని చేయాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. ఇప్పటికే గ్రామాల్లో నెలకొని ఉన్న సమస్యలపై పోరాటాలు చేసి విజయాలు సాధించిందని ఆమె గుర్తు చేశారు. ప్రజాక్షేత్రం నుండి పనిచేస్తున్న సిపిఎం కు ప్రజల మద్దతు కచ్చితంగా లభిస్తుందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. డబ్బు మద్యం అధికార బలం ఉన్నప్పటికీ స్థానిక ఎన్నికల్లో ప్రజలు సరైన అభ్యర్థులను ఎన్నుకునే అవకాశం ఉందని, అందుకే కచ్చితంగా సిపిఎం అభ్యర్థులను గుర్తిస్తారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. అలాగే ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అనేక పోరాటాలు,సేవా కార్యక్రమాలు చేయడంలో ప్రజా మద్దతు సిపిఎం లభిస్తుందని ఆమె అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మాదినేని రమేష్ మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీకి బలం ఉన్న అన్నిచోట్ల ఎంపిటిసి స్థానాలు, సర్పంచ్ స్థానాలకు పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నట్టు తెలియజేశారు. ఈ ఎన్నికల పోరాటంలో కార్యకర్తలు నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేసి పార్టీ గెలుపు కృషి చేయాలని',ప్రజల వాణిని స్థానిక సంస్థలలో వినిపించేందుకు వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేయడానికి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు చలమాల విఠల్ రావు,జాజిరి శ్రీనివాసరావు, డివిజన్ కార్యదర్శి వర్గసభ్యులు తన్నీరు క్రిష్ణార్జునరావు, తల్లాడ,కల్లూరు పెనుబల్లి, మండలాల కార్యదర్శులు అయినాల రామలింగేశ్వరరావు, మాదల వెంకటేశ్వరరావు,గాయం తిరుపతిరావు,తదితరులు పాల్గొన్నారు.

## బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ న్యూస్ :** ఈనెల 8,9 తేదీలల్లో భద్రాచలంలో జరిగే తెలంగాణ బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం జిల్లా కార్యదర్శి ముదాం శ్రీనివాసరావు అన్నారు.మండలంలోని ముత్తగూడెం గ్రామంలో సంఘం నాయకుడు గండి నాగయ్య అధ్యక్షతన బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ మహాసభను బుధవారం నిర్వహించారు.ఈ సభలో ముదాం శ్రీనివాసరావు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నుంచి 346 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ డబ్బులను ఒక అనామక సంస్థకు చెల్లించిందని విమర్శించారు.మూడు కోట్ల రూపాయల విలువ చేసే కంపెనీకి 346 కోట్ల రూపాయల ఇన్సూరెన్స్ కట్టడం దుర్మార్గమైన చర్య అన్నారు.వెంటనే ఆ పాలసీని రద్దుచేసి ఎల్ఐసి కి కార్మికుల ఇన్సూరెన్స్ చెల్లించాలని డిమాండ్ చేశారు.వెల్ఫేర్ బోర్డులో జరుగుతున్న దళారీ వ్యవస్థను అరికట్టాలని లేని పక్షంలో కార్మికులందరూ ఐక్యమై తెలంగాణ సచివాలయంను ముట్టడిస్తామని హెచ్చరించారు.కార్మికులంతా ఐక్యంగా ఉండి మతోన్మాదుల ఆగడాలను అరికట్టాలని,శ్రమ విలువను దోచుకుంటున్న పెట్టుబడిదారుల ఆగడాలను అరికట్టాలని సూచించారు. అనంతరం 23 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.సిఐటియు బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గ్రామ అధ్యక్ష,కార్యదర్శులుగా పల్లా లాలయ్య,చెరుకుపల్లి రామయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సభలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పెరుమళ్ళపల్లి మోహన్ రావు,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడు దోనోజు లక్ష్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి మేడికొండ నాగేశ్వరరావు, మండల అధ్యక్ష,కార్యదర్శులు పూరెల్లి రాములు,గూడా రామ్బ్రహ్మం గౌడ్,మండల నాయకులు సారిక లింగయ్య,ఉండేటి చిరంజీవి, రాంబాబు,కృష్ణ,పుల్లయ్య,వీరయ్య,నాగభూషణం పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

### మధిర టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన



**మధిర, సూర్య మేజర్ న్యూస్ :** సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని మధిర టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. వాట్సప్‌లో వచ్చే లింక్‌లు ఓపెన్ చేయొద్దని తెలిపారు. సైబర్ నేరాల్లో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్లకు బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారన్నారు. అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణమే 1930లో ఫిర్యాదు చేయాలన్నారు. మైనర్లకు వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని, ఎవరైనా తల్లిదండ్రులు ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్లు రవీందర్ రెడ్డి, ప్రకాష్, కానిస్టేబుల్ ప్రసాద్, హోంగార్డ్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలను ప్రోత్సస్తాం : డాక్టర్ కాపమురళీకృష్ణ





**వైరా సూర్య ఆర్సి :** వైరా లయన్స్ క్లబ్ మరియు గ్రేటివిజన్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయదశమి పురస్కరించుకొని షటిల్ టోర్నమెంట్ పోటీలను చిన్నారులకు నిర్వహించారు వైరా లోని ఇండోర్ స్టేడియంలో జరిగిన బహుమతి ప్రధానోత్స కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గెలుపు ఓటములను సమానంగా తీసుకోవాలని నేటి ఓటమి రేపటి గెలుపుకు బాటని అన్నారు. చాలా అద్భుతంగా ఆట ఆడారని పిల్లలకు మంచి భవిష్యత్తు ఉందని ఈ షటిల్ పోటీలు ద్వారా వ్యక్తమైందని ఆయన అన్నారు ఇప్పటికే కొంతమంది చిన్నారులు రాష్ట్రస్థాయిలో షటిల్ పోటీల్లో సెలెక్ట్ అయి ఉన్నారని తెలిపారు మంగళవారం నిర్వహించిన షటిల్ పోటీల్లో మధిర కల్లూరు వైరాకు చెందిన చిన్నారులు షటిల్ పోటీలు విజేతలుగా నిలిచారు షటిల్ పోటీల్లో పాల్గొన్న చిన్నారులను కాపా మురళీకృష్ణ అభినందించారు. అనంతరం గెలుపొందిని విజేతలకు మెడల్స్ ను షీల్డ్ లను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉండ్రు శ్యాం బాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు కోశాధికారి గద్దె నీరజ గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు జాల పుల్లారావు సెక్రెటరీ గంగవరపు కిషన్ రాయి కోశాధికారి ఉయ్యూరి రామకృష్ణ జిల్లా కమిటీ సభ్యులు తోటకూర శ్రీకాంత్ ఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు షటిల్ పోటీలు నిర్వహించిన కోచ్ షేక్ అంజద్ కోచులు తదితరులు పాల్గొన్నారు

## పత్తిలో గులాబీ పరుగు ఆశించే అవకాశం గుర్తించాం..

### ఏఓ రామడుగు వాణి..



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...** మండలంలోని కోక్యతండా గ్రామంలో బుధవారం ప్రతి చేలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుతం ప్రత్తిలో గులాబి రంగు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున, పురుగు ఉధృతిని గమనించడానికి ఎకరానికి 4 లింగాకర్షక బుట్టలు పెట్టి, తొలి దశలో 1500 పిపియం వేప నూనె 5 మి.లి, లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని , పురుగు ఉధృతి ఎక్కువయితే ప్రొఫెనోఫోస్ 2 మి.లి లేదా క్వినల్ఫాస్ 2 మి.లి లేదా ఇమామేక్టిన్ బెంజోయేట్ 0.5 గ్రా లీటర్ నీటి కలిపి పిచికారి చేయాలని సూచించారు. ప్రత్తిలో బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు గమనించినట్లయితే, కాపర్ ఆక్సీ క్లోరైడ్ 30 గ్రాం 1 గ్రా ప్లాంటోమైసిన్ లేదా పోషమేసిన్ లేదా స్ట్రెప్టోసైక్లిన్, 10 లీటర్ల నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అనంతరం పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వంశీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖకు వన్నెతెచ్చిన ఎసిపిరెహమాన్:-అడిషనల్ డీసీపీ





**వైరా సూర్య ఆర్సి :** విధి నిర్వహణ పట్ల ఎంతో నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించి పోలీస్ శాఖ కు ఏసిపి ఎంఏ రెహమాన్ వన్నె తెచ్చారని అడిషనల్ డీసీపీ జి ప్రసాదరావు కొనియాడారు. వైరా లోని కమ్మవారి కల్యాణ మండపంలో వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ పదవీ విరమణ సభను బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ జి ప్రసాదరావు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ బి రామానుజన్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఏ రెహమాన్. ఫర్జానా రెహమాన్ లను శాలువాలతో కప్పి పూలమాలలు వేసి ఘనముగా సన్మానించారు. రిటైర్మెంట్ కేకును కట్ చేసి మిఠాయిలుతినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెహమాన్ 1991 లో ఎస్సై గా నియామకమైన నాటినుండి డీఎస్పీ స్థాయి వరకు నిర్వహణ పరమావధిగా విధులు నిర్వహించారని పోలీస్ శాఖకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు సేవలందించారని ఆయన ఎందరికో ఆదర్శప్రాయులని అభినందించారు. ఉమ్మడిఆదిలాబాద్.ఉమ్మడి వరంగల్. ఉమ్మడిఖమ్మం జిల్లాలలో శేష ఆయనజీవితమంతా ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంఏ రెహమాన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నాకు సహకరించిన ఉన్నతాధికారులకు. సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు లా అండ్ ఆర్డర్ సేవలో ఎటువంటి అంతరాయం లేకుండా విధులు నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మూడు సంవత్సరాల మూడు నెలల పాటు వైరా ఏసిపి గా విధులు నిర్వహించాలని సిబ్బందితోపాటు ప్రతి ఒక్కరు సహకరించారన్నారు. వైరా సీఐ సాగర్ ఎస్ఐలు పుష్పాల రామారావు తో పాటు ఏసీపీ కార్యాలయ సిబ్బంది అప్పారావు జానీ నాగేశ్వరరావు రమేష్ శంకర్ తదితరులు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిటీ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఏ సి పి యు సాగ్రామ్. సిసిఎస్ ఎసిపి సర్వర్. కల్లూరు ఏసీపి రఘు. ఖమ్మం డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

## పార్వతీ బంధంలోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయ కమిటీ





**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్ :** ఆధ్వర్యంలో అమ్మవారి నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలో పాల్గొనీ అన్నదాన కార్యక్రమము ను ప్రారంభించినా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు 21 వ డివిజన్ మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు గారు .ఈ కార్యక్రమమ్ లో భవానీ,విజయ,కవిత,సునీత,శైలజ,విజయ కుమారి ,రాధ,రాజు,వంగా సతీష్ ,కట్టా బాలకృష్ణ తదితరులు పాలుగొన్నారు

## తెలుగుదేశం నుండి 70 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరిక



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్ :**కామేపల్లి మండలం జాస్తిపల్లి గ్రామ పంచాయితి తెలుగుదేశం పార్టీకి చెందిన 70 కుటుంబాలు,నాయకులు తోటకూరి శివయ్య గారి అధ్వర్యంలో నేడు ఎమ్మెల్యే గారి క్యాంప్ కార్యాలయం నందు ఇల్లందు నియోజకరవర్గా శాసన సభ్యులు కోరం కనకయ్య గారి సమక్షంలో తీర్థం పుచ్చుకున్నారు ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటి చైర్మెన్ శ్రీ బానోత్ రాంబాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. పార్టీలో చేరిక ముఖ్య నాయకులు రాయల గురవయ్య,దేవండ్ల వెంకన్న,ఉప్పతల నాగయ్య,చల్లా రవి,మాల్లెంపాటి శ్రీనివాసరావు,కళ్ళెపల్లి కోటయ్య,రాయల శ్రీనివాస్,రాయల కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ ఎన్నికలలో స్థానిక ఫోటో గ్రాఫర్లకు అవకాశం ఇవ్వాలి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి (కారేపల్లి అక్టోబర్ 1)గ్రామపంచాయతీ స్థానిక ఎన్నికల సందర్భంగా ఎన్నికల ప్రచారం,పోలింగ్ ను వీడియో రికార్డింగ్ కోసం స్థానిక ఫోటో,వీడియో గ్రాఫర్లకు అవకాశం ఇవ్వాలని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల అసోసియేషన్ మండల అధ్యక్షులు ఇల్లంగి పిచ్చయ్య అధికారులను కోరారు.దీనికి సంబంధించి బుధవారం ఎంపీడీవో పీ.శ్రీనివాసరావు, తహసీల్దార్ అనంతుల రమేష్‌లకు వినతిపత్రం అందజేశారు.గత 15 ఏండ్లుగా ప్రభుత్వ అధికారులు స్థానిక ఫోటో,వీడియో గ్రాఫర్లతోనే ఎలక్షన్ కు సంబంధించిన అన్నిరకాల రికార్డింగ్ చేయిస్తున్నారని వినతిలో తెలిపారు. ఎంపీటీసీ,జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సింగరేణి మండల వీడియో గాఫర్ల సేవలను వినియోగించుకోని వారికి ఉపాధి మార్గం చూపాలని కోరారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శి ప్రసాద్,కోశాధికారి వై.సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సంక్షేమ పథకాలతో పెరిగిన ప్రజాధరణ..

### ప్రతి కుటుంబాలలో దసరా పండుగ అనందాలు వెలివిరవాలి..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి అక్టోబర్ 1)తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు చేస్తున్న పథకాల అమలుతో ప్రభుత్వానికి ప్రజాధరణ పెరిగిందని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ అన్నారు. మంగళవారం రాత్రి కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి లో బతుకమ్మ సంబురాలలో పాల్గన్నారు. అనంతరం కోటమైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలతో దేవాదాయశాఖ అధికారులతో జాతరపై చర్చించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లతో పేదల స్వంత ఇంటి కలసాకారం చేసిన ఘనత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఇండ్ల బిల్లుల చెల్లింపులో ఎలాంటి జాప్యం లేకుండా జరుగుతుండటంతో లబ్ధిదారులు అనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజాయోగ పనుల్కైన రహదారులను బీటీ చేయటంపై ప్రత్యేక శ్రద్ద పెట్టినట్లు తెలిపారు. దసరాతో ప్రజల కుటుంబాలలో అనందాలు వెరవాలని ఆకాంక్షించారు. ఈసందర్భంగా ఉసిరికాయలపల్లిలో బతుకమ్మ సంబురాలలో పాల్గన్ని మహిళలతో ఆడిపాడారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పగడాల మంజుల, అడ్డగోడ ఐలయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, గుగులోత్ భీముడు, బానోత్ రమేష్, రెడ్డిబోయిన జగ్గయ్య తదితరులు పాల్గొన్నారు.



## నవరాత్రుల దుర్గామాత మండపాల వద్ద అన్నదానాలు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి (కారేపల్లి అక్టోబర్ 1)నవరాత్రి ఉత్సవాలలో భాగంగా కారేపల్లి మండలంలోని దుర్గా మాత మండపాల వద్ద బుధవారం మహా అన్నదాన కార్యక్రమాలను కమిటీ సభ్యులు నిర్వహించారు. పేరుపల్లి,కారేపల్లి క్రాస్ రోడ్,లింగం బంజార గ్రామాలలోని మండపాల వద్ద అన్నదానాలకు జరిగాయి.పేరుపల్లిలో జరిగిన అన్నదానాన్ని సింగరేణి(కారేపల్లి)ఎస్సై సాయిన్ని నవిత,మాజీ వైస్‌ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, మాజీ సంత చ్కెర్మన్ మల్లెల నాగేశ్వరరావులు ప్రారంభించారు.కారేపల్లి క్రాస్ రోడ్‌లో జరిగిని అన్నదానాన్ని ఆత్మ కమిటీ మాజీ చ్కెర్మన్ ముత్యాల సత్యనారాయణ, సూరపురెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి లు ప్రారంభించారు. అన్నదానానికి పెద్దఎత్తున తరలివచ్చారు. ఈసందర్బంగా మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు.ఈకార్యక్రమంలో పెద్దలు పుట్ట నాగేశ్వరరావు,దామళ్ల రామారావు, బోళ్ల రమేష్,కంచర్ల శ్రీనివాసరెడ్డి,సురభి నర్సింహరావు,చెన్నశెట్టి నాగయ్య,పుచ్చకాయ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



## మాంసాహార ప్రియులకు షాక్....

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** దసరా పండుగ, గాంధీ జయంతి ఒకేరోజు రావడంతో మాంసాహార ప్రియులకు షాక్ తగిలింది. దసరా పండుగ అంటేనే ఆయుధ పూజ. మాంసాహరులు ఆయుధ పూజల అనంతరం కొన్ని ప్రాంతాలలో మాంసాహారంతో భోజనం చేయడం ఆచారంగా పాటిస్తూంటారు. పండుగ ముందురోజు ఇంటిని శుభ్రం చేసుకుని మరుసటి రోజు పూజలకు మహిళలు సిద్ధం అవుతారు. రకరకాల పిండివంటలతో పాటు మాంసాహారంతో భోజనాన్ని ఆరగిస్తారు. కానీ ఈ సంవత్సరం గాంధీ జయంతి దసరా పండుగ ఒకే రోజు రావడంతో గాంధీ జయంతి రోజున మాంసం దుకాణాలు, మద్యం దుకాణాలు ప్రభుత్వ ఆదేశాలతో మూసి వేస్తారు. గాంధీ జయంతి రోజున మాంసం అమ్మడం నిషేధం. ఈ పరిస్థితిలో మాంసాహార ప్రియులు ఒకింత నిరాశకు గురవుతున్నారనేది వాస్తవం. మరో పక్క చికెన్, మటన్ దుకాణదారులకు ఆదాయానికి గండి పడిందన్న నిరాశలు వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా ప్రభుత్వ ఆదేశాలను గౌరవిస్తూ గాంధీ జయంతి రోజున మాంసం తినకూడదు అనుకునేవారు మరుసటి రోజుకి గాని ఆదివారానికి షిఫ్ట్ చేసుకోవాల్సిందే.....




## ఖమ్మం రూరల్ ఏసీపీ పోలీస్ శాఖ..నేటి నుంచి వాహనదారులకు సూచనలు.. ఒకటో తేదీ నుండి అమలు..

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి(కారేపల్లి అక్టోబర్1) సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి గ్రామంలోని శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర జోరుగా సాగు నేపథ్యంలో నేటి నుండి ట్రాఫిక్ మళ్ళింపు..రూరల్ ఏసీపీ.శ్రీ కోట మైసమ్మ తల్లి జాతర నేపథ్యంలో నేటి నుండి ఆరో తేదీ వరకువ ట్రాఫిక్ మళ్ళింపు వుంటుందని ఖమ్మం రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి తెలిపారు. ఖమ్మం నుంచి ఇల్లందు వెళ్లే సాదారణ ప్రజల వాహనాలు రఘునాథపాలెం,కామేపల్లి, కారేపల్లి క్రాస్ గాంధీనగర్ , సీతారాంపురం లలితాపురం మీదుగా వెళ్ళాలని సూచించారు. అదేవిధంగా ఇల్లందు నుండి ఖమ్మం వెళ్లే వాహనదారులు లలితాపురం,గాంధీనగర్, సీతారాంపురం,కారేపల్లి క్రాస్, కామేపల్లి,రఘునాధపాలెం, మీదుగా ఖమ్మం వెళ్లాలని తెలిపారు.కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని ట్రాఫిక్ అంతరాయం లేకుండా సజావుగా కొనసాగేందుకు ప్రతిఒక్కరూ సహకారించాలని అన్నారు.వాహనదారులకు కేటాయించబడిన పార్కింగ్ ప్రాంతాలలో మాత్రమే వాహనాలను పార్కింగ్ చేయాలని,నిబంధనలు అతిక్రమించిన వాహనదారులకు 1000/- జరిమాన విధించడం జరుగుతుందని తెలిపారు.శ్రీ కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే భక్తులకు,వాహనదారులకు కారేపల్లి పోలీసుల సూచనలు..ద కారేపల్లి,ఇల్లందు మీదుగా శ్రీ కోట మైసమ్మ తల్లి జాతరకు వచ్చే వాహనదారులు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన సోలార్ ప్లాంట్ పార్కింగ్ వద్ద లారీలు,ట్రాక్టర్లు,బస్సులు,కార్లను పార్కింగ్ చేసుకోవాలి.గాదెపాడు, గాంధీనగర్ సీతారాంపురం నుండి వచ్చే భక్తులు ఇల్లందు నుంచి లలితాపురం,నడిమూరు వద్ద మీదుగా పోలంపల్లి పార్కింగ్ స్థలానికి చేరుకొని వాహనాలను పార్కింగ్ చేసుకోవాలి.ఆటోల పార్కింగ్ కోసం పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్ద పార్కింగ్ ను కేటాయించడం జరిగింది.కావున ఆటోలు పోలంపల్లి క్రాస్ రోడ్డు వద్దలో పార్కింగ్,చేయాలి.ఊసయిరీకాయలపల్లి ఎంట్రన్స్ ఆర్చ్ వద్ద పార్కింగ్ స్థలం ద్విచక్ర వాహనాలకు కేటాయించబడింది.తిరుగు ప్రయాణం
పార్కింగ్ వాహనాల తిరుగు ప్రయాణంలో దుబ్బాతండా మీదుగా మట్టి రోడ్డు గుండా ఇల్లందు చుట్టుప్రక్కల గ్రామాలకు, పోలంపల్లి మీదుగా భాగ్యనగర్ తండా,పేరుపల్లి, గుమపెళలాగూడెం, మాదారం, గార్ల,తదితర గ్రామాలకు రావటానికి పోవటానికి ఏర్పాటు చేశామని పోలీస్ శాఖ తెలియజేసిన.కోట మైసమ్మ తల్లి వచ్చే భక్తులు సహకరించాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి



## పోలీస్ శాఖకు వన్నెతెచ్చిన ఎసిపిరెహమాన్:-అడిషనల్ డీసీపీ





**వైరా సూర్య ఆర్సి :** విధి నిర్వహణ పట్ల ఎంతో నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వర్తించి పోలీస్ శాఖ కు ఏసిపి ఎంఏ రెహమాన్ వన్నె తెచ్చారని అడిషనల్ డీసీపీ జి ప్రసాదరావు కొనియాడారు. వైరా లోని కమ్మవారి కల్యాణ మండపంలో వైరా ఏసిపి ఎంఏ రెహమాన్ పదవీ విరమణ సభను బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడిషనల్ డీసీపీ జి ప్రసాదరావు. అడిషనల్ డీసీపీ అడ్మిన్ బి రామానుజన్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఏ రెహమాన్. ఫర్జానా రెహమాన్ లను శాలువాలతో కప్పి పూలమాలలు వేసి ఘనముగా సన్మానించారు. రిటైర్మెంట్ కేకును కట్ చేసి మిఠాయిలుతినిపించారు. అనంతరం వారు మాట్లాడుతూ రెహమాన్ 1991 లో ఎస్సై గా నియామకమైన నాటినుండి డీఎస్పీ స్థాయి వరకు నిర్వహణ పరమావదిగా విధులు నిర్వహించారని పోలీస్ శాఖకు ఎనలేని కీర్తి ప్రతిష్టలు సేవలందించారని ఆయన ఎందరికో ఆదర్శప్రాయులని అభినందించారు. ఉమ్మడిఆదిలాబాద్.ఉమ్మడి వరంగల్. ఉమ్మడిఖమ్మం జిల్లాలలో శేష ఆయనజీవితమంతా ఆరోగ్యంగా ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంఏ రెహమాన్ మాట్లాడుతూ విధి నిర్వహణలో నాకు సహకరించిన ఉన్నతాధికారులకు. సిబ్బందికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు లా అండ్ ఆర్డర్ సేవలో ఎటువంటి అంతరాయం లేకుండా విధులు నిర్వహించేందుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. మూడు సంవత్సరాల మూడు నెలల పాటు వైరా ఏసిపి గా విధులు నిర్వహించాలని సిబ్బందితోపాటు ప్రతి ఒక్కరు సహకరించారన్నారు. వైరా సీఐ సాగర్ ఎస్ఐలు పుష్పాల రామారావు తో పాటు ఏసీబీ కార్యాలయ సిబ్బంది అప్పారావు జానీ నాగేశ్వరరావు రమేష్ శంకర్ తదితరులు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిటీ క్రైమ్ రికార్డ్ బ్యూరో ఏ సి పి యు సామ్రాజ్. సిసిఎస్ ఎసిపి సర్వర్. కల్లూరు ఏసీపి రఘు. ఖమ్మం డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.